# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 3, నవంబర్ 2024 | 16 పేజీలు


## సంక్షేమ వసతి హాస్టల్‌లో స్థితి గతులను ప్రభుత్వానికి నివేదిస్తాం



బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్

4లో..

# పాలకులారా... పాలెం వాగు ప్రాజెక్టు రైతుల గోస తీర్చరా..?



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాతవార్త:** ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా, దశాబ్దం దాటినా పాలెం వాగు ప్రాజెక్ట్ సాగు నీళ్ళు సక్రమంగా అందక చిన్న, సన్నకారు రైతులు అప్పు చేసి ఆ డబ్బులతో ప్రధాన కాలువలో పూడికను జేసీబీ సహాయంతో తామే స్వయంగా తీస్తున్న సంఘటన పాలెం వాగు ప్రాజెక్టు ప్రధాన కాలువల దర్శనమిస్తుంది. ప్రాజెక్టు నిర్మించి దశాబ్ద కాలం దాటిన చివరి ఆయకట్టు భూమి వరకు నీరందని పరిస్థితి నేటికీ నెలకొంది. రైతు శ్రేయస్సు కోసమే కట్టుబడి ఉన్నామని చెప్పే, నాటి నేటి పాలకులకు పాలెం వాగు ప్రాజెక్టు సమస్యలు పరిష్కారానికి ముందడుగు వేసిన దాఖలాలే లేవు. ప్రధాన కాలువ కింద పంట వేస్తే, సక్రమంగా సాగునీరు అందక ఆ పంట చేతికొచ్చే వరకు నమ్మకం లేదని రైతుల నుండి ఆరోపణలు వినబడుతున్నా... ఆ దిశగా అధికార యంత్రాంగం తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన సందర్భాలు శూన్యం.

- ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఏళ్లు గడిచినా ఎందుకీ నిర్లక్ష్యం...?
- కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ప్రాజెక్ట్ అని కేసీఆర్ పాలెం వాగు ప్రాజెక్టును పదేళ్ల పాటు పట్టించు కోలే...?
- పాలెం వాగు ప్రాజెక్టు కింద కాలువల మరమ్మత్తుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా...?
- ప్రధాన కాలువలో పూడిక తొలగించకపోవడంతో అధికారుల నిర్లక్ష్యంపై అన్నదాత ఆగ్రహం...
- సొంత డబ్బులతో కాలువ పూడిక తీసుకుంటున్న రైతులు..

**అధికారుల నిర్లక్ష్యంతో పూడిన కాలువను...**
**రైతులే సొంత ఖర్చులతో పూడిక తీసుకుంటున్న వైనం...**

వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ లోని ఎనిమిది గ్రామాలకు చెందిన అన్నదాతలు కాలువలో పేరుకుపోయిన మట్టిని బుధవారం నుండి తమ సొంత ఖర్చులతో తొలిగిస్తూ ఉన్నారు. ప్రధాన కాలువలో మట్టి పూడికతో పాటు గుర్రపు డెక్క,ఇతర గడ్డి జాతి మొక్కలు విపరీతంగా పెరిగి నీళ్ళు కిందికి రాకుండా అడ్డుపడి, సాగునీరు కిందికి పారటంలేదని, వరి పంట..



2 లో..

## రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ భేటీ



16లో..

**ములుగు జిల్లా ప్రభాతవార్త:** శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ధాన్యం సేకరణ, అలాగే కష్టం మిల్లింగ్ రైస్ విషయంలో పలు మార్పులు తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సిఎంఆర్ కేటాయింపుకు మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ సమర్పించడం వంటివి ప్రభుత్వం నుండి వచ్చిన కొత్త నియమాలని, వీటన్నింటిపై ఇది వరకే మిల్లర్లకు తెలియజేయడం జరిగిందని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సాధ్యమైనంత వరకు 2024-25 ధాన్యం సేకరణకు సహకరించాలని...

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు



16లో..

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు నరసింహారెడ్డి, రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు ఉషారాణితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉల్లాస్ పథకం కింద అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్యశారద హనుమకొండ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి హాజరై మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ సిస్టం కింద వరంగల్ జిల్లాలో **19808** మంది వయోజనులను అక్షరాస్యులుగా..

## ఇది కులగణన సర్వే కాదు.. సామాజిక సర్వే



16లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది కేవల కులగణన సర్వే కాదని ఇది సామాజిక సర్వే అని వరంగల్, భువనగిరి ఎంపీలు కడియం కావ్య, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామ పరిధిలో భ్రమరాంబ కన్వెన్సన్‌హాల్‌లో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ...

- బురద అంటకుండా బయటకు వచ్చా
- పదేళ్ల నియంత దోచుకొని దాచుకున్నాడు
- దామాషా పద్ధతిలో రిజర్వేషన్ల ఏర్పాటు
- ఎంపీలు కావ్య, చామల, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

# పాలకులారా... పాలెం వాగు ప్రాజెక్టు రైతుల గోస తీర్చరా...?



**మొదటిపేజీ తరువాయి**

పొట్ట దశలో ఉందని,పలు రకాల పంటలు చివరి తడికి ఉన్నాయని, ఈ క్రమంలో నీరందక పంటపై పెట్టిన పెట్టుబడి చేతికి రాదేమోనని రైతులు ఆవేదన చెందుతున్నారు. పాలెం వాగు ప్రాజెక్టు అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినా పట్టించుకోక పోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలలో రైతులే ఒక అడుగు ముందుకు వేసి వ్యయ భారం తమ మీద వేసుకొని కాలువ పూడిక తీయుటకు పూనుకున్నట్లు తెలిపారు.

**ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఏళ్లు గడిచిన ఎందుకీ నిర్లక్ష్యం...?**

పాలెం వాగు మధ్యతరహా ప్రాజెక్ట్ నిర్మాణం జరిగి దశాబ్ద కాలం దాటినా పట్టించుకున్న పాలకులు లేరు అని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ఒక్క చుక్క నీరుకూడా దిగువ గ్రామాలు అయిన బర్లగూడెం, రామవరం, జెల్లా కాలనీ, చిరుతపల్లి, పర్సికగూడెం గ్రామాల రైతులకు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏటా నీళ్ల కోసం రోడ్డు ఎక్కి ధర్నాలు చేయాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం అడుగు జాడల్లోనే ఈ ప్రభుత్వం నడుస్తోంది అని అన్నదాతలు అన్నారు. వరి పొలాలు పొట్ట దశలో ఉన్నప్పటికీ నీళ్ళు రాకపోవడం వరి పొలాలు అన్ని ఎండి పోతున్నాయని అన్నారు. లక్షల రూపాయలు అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తే కళ్ళ ముందే పంటలు ఎండి పోతుంటే అన్నదాతలు గుండెలు బాదుకుంటూ న్నారన్నారు. మిర్చి, మొక్కజొన్న పంటలు వేసుకునే దశలో నీళు ్ళ రావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. ఈ ప్రభుత్వాలు పాలకులు ఎవరి కోసం పని చేస్తూ ఉన్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ప్రాజెక్ట్ అని కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు పట్టించు కోలే...**

**కొర్స.నర్సింహా మూర్తి, ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు.**

రెండు వందల ఇరవై కోట్ల రూపాయలు



గిరిజన సబ్ ప్లాన్ నిధులు వెచ్చించి పాలెం ప్రాజెక్ట్ నిర్మాణం చేశారు. కానీ ప్రధాన కాలువ నిర్మాణం పనులు అసంపూర్తిగా జరగడంతో ప్రతియేటా కాలువ వర్షా కాలం సమయంలో గండ్లు పడుతున్నాయి. ప్రధాన రహదారి పైన బ్రిడ్జి నిర్మించక పోవడంతో దిగువ గ్రామాల రైతులకు నీళ్ళు రావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ప్రాజెక్ట్ అని కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు పట్టించు కోలేదు. కనీసం ఈ ప్రభుత్వం అయినా పట్టించు కుంటుందేమో అని అనుకుంటే ఇది పట్టించు కోవడం లేదు. పక్కనే ఉన్న గోదావరి నీళ్లన్ను దేవదుల ప్రాజెక్ట్ కట్టి ఇతర జిల్లాలకు తరలిస్తూ ఉన్నారు. గోదావరి ఒడ్డునే ఉన్న వాజేడు వెంకటాపురం మండలాలకు మాత్రం సాగు నీళ్ళు ఇవ్వడం లేదు. రైతుకు సాగు నీళ్ళు ఇవ్వలేని ప్రభుత్వం ఎప్పుడు రైతు సంక్షేమ ప్రభుత్వం కాబోదు. ఎప్పుడో మన్యానికి అంకితం చేసినట్టు ప్రగళ్భాలు పలికి అన్నదాతల గోసకు కారణం అయింది.బ్రిడ్జి త్వరితగతిన నిర్మించక పోతే త్వరలోనే ఆమరణ నిరాహార దీక్షకు పూను కుంటాను.

**పంట పండక అప్పులు మిగిలితే ఆత్మహత్యలే శరణ్యం...**

**ఇర్ప.బాబు,చిరుతపల్లి గ్రామం.**

ప్రభుత్వం,అధికారులు పట్టించుకోక పోవడంతో బర్లగూడెం గ్రామపంచాయతీ రైతులకు సాగు నీళ్ళు రావడం లేదు. ప్రతి సంవత్సరం పంటలు ఎండి పోతున్నాయి. లక్షల రూపాయలు అప్పుల పాలు అవుతున్నాము.అప్పులు కట్టలేని పరిస్థితిలో మాకు ఆత్మ హత్యాలె శరణ్యం.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి**




**ప్రభాతవార్త- సుబేదారి:**

జిల్లాల్లో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని సచివలయం నుంచి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలుపై తీసుకోవాల్సి న చర్యల గురించి పౌరసఫరాల శాఖల ప్రధాన కార్యదర్శి డి.ఎస్ చౌహాన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్నరకం ధాన్యం సాగు ప్రొత్స హించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపయలు బోనస్ ప్రకటించిందని తెలిపారు.

# తిరుమలాయపల్లిలో ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**రాయపర్తి, నవంబరు 2 ప్రభాతవార్త :**

మండలం లోని తిరుమలాయపల్లి గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శనివారం ప్రారంభి ంచారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో రైతులకు మంచి గిట్టుబాటు ధర కల్పిస్తామని రైతులందరూ ఈ ఐకేపీ సెంటర్లు సద్వినియోగం చేసుకొని మంచి గిట్టుబాటు ధర పొందాలని అలాగే మంచి మాయిశ్చరైజేషన్‌తో ప్రభుత్వం సన్నాలకు రూ.500 క్వింటాల్‌కు కల్పిస్తుంద న్నారు. దళారులను నమ్మి బయట ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని అమ్ముకోకూడదని రైతులకు తెలిపారు. ఇది రైతు ప్రభ్తువం అని రైతులకు పూర్తి సహకారాలు అందిస్తుందన్నారు.

అలాగే రైతు రుణమాఫీ కూడా చేసిందని, ఇంకా రుణమాఫీ ఇచ్చేది ఉందని తెలియచేశారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం రేవంత్‌రెడ్డి సన్నబియ్యాన్ని రేషన్‌షాపుల ద్వారా అందిస్తారని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజల పార్టీ అని ప్రజా ప్రభుత్వమని, రైతుసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యనాయక్, మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మచ్చా కుమారస్వామి, కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్ ఏసీరెడ్డి శ్రీనివాస్, పాక్స్ డైరెక్టరన కుంట రమేష్, గబ్బెట బాబు, చిర్ర మల్లయ్య, గోవర్ధన్‌రెడ్డి, మహమ్మద్, వనజారాని, రాయపర్తి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, కోతి కళ్యాణ్, మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయండి

**ఎంసీపీఐ(యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి**

**బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 02:**

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య) ఎంసీపీఐ(యు), రివల్యూషనరీ మార్క్సిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌ఎంపీఐ)ల ఆధ్వర్యంలో ఏర్పడ్డ కమ్యూనిస్టు కో ఆర్డినేషన్ కమిటీ (సీసీసీ) సమావేశంలు నవంబర్ 5,6,7 తేదీలలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి ఓంకార్ భవన్‌లో జరుగుతున్న సందర్భంగా అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ సందర్భంగా నవంబర్ 7 ఉదయం 10:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, మతోన్మాద కార్పొరేట్ శక్తుల ప్రమాదం, వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయాలని ఎంసీపీఐ(యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రిక పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా హంసరెడ్డి మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా లేకపోవడం వలన దేశ ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్ర అణచివేతకు గుర్రై, పేదరికం, నిరుద్యోగం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తుందని, వీటికి మరింత ఆజ్యం పోసినట్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న మైనార్టీ బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్ధం చేస్తుందని, దేశంలో 80 శాతం ఉన్న హిందూ ప్రజలపై జీఎస్టీ పేరుతోరైల్వే రంగం, ప్రవేటీకరణ పేరుతో ఎల్ఐసీ, రక్షణ రంగం, విమానయానం, ఓడ రేవులు, చివరికి యుద్ధరంగంలో వాడుతున్న పరికరాలను కూడా కార్పొరేట్ సంపన్న వర్గాలకు అదానీ, అంబానీలకు అప్పజెప్పి 78 సంవత్సరాల కాలం నుంచి



ఉన్న విదేశంగ విధానాన్ని కూడా దెబ్బ కొట్టేందుకు కూడా వెనుకాడడం లేదని, అందులో భాగంగానే అదానీ ఏరో అండ్ డిఫెన్స్ కంపెనీ హెర్మస్ 900 అనే డ్రోన్లను ఇజ్రయేల్‌కు సరఫరా చేస్తూ ఈ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రభుత్వంగా మారుతున్నది. ఈ కార్పొరేట్ వర్గాల దోపిడీ యధేచ్ఛగా సాగేందుకు ఫాసిస్ట్ విధానాలను అనుసరించి ప్రజా పోరాటాలను, ఉద్యమాలను అణచివేస్తుందని, దీనికి ప్రజాపక్ష పార్టీలు అయిన కమ్యూనిస్టు పార్టీలు తగిన ఐక్య కార్యచరణతో ముందుకు వెళ్లుటకు ఎంసీపీఐ(యు)-ఆర్‌ఎంపీఐల ఆధ్వర్యంలో కమ్యూనిస్టు కో ఆర్డినేషన్ కమిటీ జాతీయ సెమినార్ అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ స్ఫూర్తితో నవంబర్ 7వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10:30 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని, దీనికి వామపక్ష మేధావులు, విద్యావంతులు, ప్రజాతంత్ర వాదులు, యువత, విద్యార్తి, కార్మిక సకల వర్గాలు పెద్ద ఎత్తున హజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగరాజు, మాస్ సావిత్రి, ఏఐసీటీయూ నాయకులు ఎం.శ్రీనివాస్, కూతురు ఇంద్రారెడ్డి, పార్టీ సభ్యులు మట్టెడ మొగిలి, బైరపాక భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 4న జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయండి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 2 ప్రభాతవార్త :**

హన్మకొండ జిల్లా చింతగట్టు లోని కెఎల్‌ఎన్ గార్డెన్‌లో ఈనెల 4వ తేదీన జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని మాదిగ విద్యార్థుల వేదిక కేయూ నాయకులు డా.మంద వీరస్వామి అన్నారు. కేయూలో ఏర్పాటు చేసుకున్న ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు గత ఆగస్టు నెల 1వ తేదీన ఎస్సీలలో ఏబీసీడీ వర్గీకరణ జరపాలని తీర్పు ఇచ్చిందని దానిని అమలు జరపకుండా సీఎం రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే సుప్రీం కోర్టు తీర్పును అమలు పరచాలని, దానికోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకరావంకోసం ఈనెల 4వ తేదీన చింతగట్టులోని కెఎల్‌ఎన్ గార్డెన్‌లో జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళనం సభకు పెద్దఎత్తున విద్యార్థులు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెసర్లు, మేధావులు పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదిగ విద్యార్థుల వేదిక నాయకులు డా.పాలమాకుల కొమురయ్య, ఆకుల పెళ్లి కుమారస్వామి, అలువాల కార్తిక్, అరూరి రంజిత్, ఒడ్డెపెల్లి మధు, బొట్ల మనోహర్, అంబాల కిరణ్ పాల్గొన్నారు.

## బీసీ కమీషన్ చైర్మన్‌ను కలిసి మెమోరాండం అందజేసిన బీసీ సంఘం నాయకులు

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమగ్ర కులగణనలో భాగంగా శనివారం హన్మకొండలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజినీకాంత్‌తో పాటు జిల్లా, నర్సంపేట నియోజకవర్గ నాయకులు హాజరై బీసీ కమీషన్ కమిటీ చైర్మన్ జి.నిరంజన్‌కు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన జరుగుతుందంటే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ పోరాట ఫలితంగానే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారిగా బీసీ కమీషన్ సమావేశాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజినీకాంత్, అడ్వకేట్, జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్‌చారి, ఖానాపురం మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్‌వెల్ఫేర్ హాస్టల్‌లో పాముల బెడద

**-బయం గుప్పిట్లో విద్యార్థులు**

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



పట్టణంలోని వల్లబ్‌నగర్‌లో ఉన్న సోషల్‌వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పాముల బెడద కొట్టచ్చినట్లు కనిపిస్తుంది. శనివారం విద్యార్థులు భోజనం చేసే గది పక్కన పొడవైన నాగుపాము కనిపించడంతో ఒక్కసారిగా విద్యార్థులు హవాక్కయ్యారు. విద్యార్థులు తినిపడేసిన భోజనాన్ని తీసుకుపోవడానికి వచ్చిన ఓ వ్యక్తి పామును చూసి బెంబేలెత్తాడు. ఆ వ్యక్తి విద్యార్థులకు సమాచారం ఇచ్చాడు. ఇద్దరు విద్యార్థుల సహకారంతో పొడవాటి పామును కర్రతో కొట్టి చంపాడు. పామును చూసిన విద్యార్థులు భయబ్రాంతులకు గురయ్యారు. ఇదిలా ఉండగా హాస్టల్ మైదానంతో పాటు గృహ సముదాయాల పట్ల చెత్తా చెదారం ఉండటంతో విపరీతంగా పాములు తిరుగుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. సుమారు 550మందికి పైగా ఉండే ఈ హాస్టల్‌లో పరిసరాల పరిశుభ్రత లేకపోవడం వల్ల విద్యార్థులు భయంతో కాలం వెల్లబుచ్చుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన హాస్టల్ సిబ్బంది అధ్యాపకులు పట్టించుకోక పోవడంతో పాముల బెడద ఎక్కువవుతుంది. నిత్యం మైదానంతో పాటు హాస్టల్ గదులలో సంచరించే విద్యార్థులకు పాములతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా హాస్టల్ ప్రిన్సిపాల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని పిల్లలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గిరిజన గురుకులాల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీలు పెంచిన నేపథ్యంలో నర్సంపేట గిరిజన గురుకుల కళాశాలలో ముఖ్య మంత్రికి పాలాభిషేకం చేశారు. ఇందులో విద్యార్థులందరు ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ సంగీత సాగర్ తెలిపారు.

## 10 కేజీల ఎండు గంజాయి పట్టివేత

కేసముద్రం, నవంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఓ వ్యక్తి అక్రమంగా రావాణా చేస్తున్న పది కేజీల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ పి సర్వయ్య తెలిపారు. ఈమేరకు శనివారం ఈ సంఘటన వివరాలను ఆయన విలేకరులకు వెల్లడించారు. ఓడిస్సా రాష్ట్రం గజపతి జిల్లా దుంగస్థల్ గ్రామానికి చెందిన కిషంత్‌నాయక్ ఈనెల 1న ఒడిస్సా నుండి నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌లో అహ్మదాబాద్‌కు గంజాయి రవాణా చేస్తున్న క్రమంలో పోలీస్ చెకింగ్ ఉందన్న భయంతో మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో దిగి గుర్తుతెలియని వాహనంలో వరంగల్ వైపు వెళుతూ ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద దిగి మరోవాహనం కొరకు ఎదురుచూస్తున్న సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు కేసముద్రం ఎస్ఐ మురళీధర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు కిషన్‌నాయక్‌ను పట్టుకొని అతని వద్ద రెండు సంచుల్లో నింపి ఉన్న పది కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ.2.50 లక్షల వరకు ఉంటుందని సిఐ తెలిపారు. గంజాయి రవాణాకు పాల్పడుతున్న కిషన్‌నాయక్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## పబ్బులకు పరిమితమైన కేసీఆర్, కేటీఆర్, ఫ్యాం హౌసులు

**-వెంకటేష్ ఎస్సి సేల్ ప్రధాన కార్యదర్శి**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్ తమ కార్యకర్తలను కీలు బొమ్మలుగా వినియోగించుకుంటూ తమ యొక్క ఫం హౌసులను వాడుకుంట్టు విధేశ్ మద్యం లిక్కర్ తాగిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం మిధికి రెచ్చగొట్టే కార్యకలాపాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్‌లు బుద్ధి హీనులుగా మారుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్‌పై బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలని, రెచ్చగొట్టే కార్యకలాపాలు చేయవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించి సపోర్ట్‌గా నిలిపి ప్రజా సంక్షేమ కోసం పాటుపడాలని ఈ సందర్భంగా వెంకటేష్ అన్నారు.

## వ్యవసాయ భావిలో వృద్ధురాలి శవం

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

తిమ్మాపూర్ గ్రామంలో గూడెం సుమన్‌కు చెందిన వ్యవసాయ బావిలో కనిపించింది. వివరాలకు వెళితే హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన వృద్ధురాలు గిన్నారపు ఐలమ్మ(70) భర్త ఐలయ్య మృత దేహం ప్రమాదవశాత్తు పడిందా.. లేక ఎవరైనా చంపి బావిలో వేశారా అనే అనుమానాలకు తావిస్తోంది. యజమాని సుమన్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా పిటిషన్ ఆధారంగా ఎస్సై గోదారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పచ్చనామా చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## గంజాయి సేవిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



గంజాయి సేవిస్తున్న ముగ్గురిని ఎల్కతుర్తి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ పులి రమేష్ వివరాలు వెల్లడించారు. వారి కథనం ప్రకారం.. ఎల్కతుర్తి మండలం సూరారం ఎల్లమ్మ టెంపుల్ వద్ద యువకులు గంజాయి సేవిస్తున్నట్లు పక్కా సమాచారంతో ఎల్కతుర్తి ఎస్సై గోదరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ఉదయం దాడులు



నిర్వహించారు. దాడుల్లో సూరారం గ్రామానికి చెందిన కుర్ర అభినేష్, మొలుగూరి నవీన్, ఛత్తీస్‌ఘఢ్‌కు చెందిన వలస కూలీ సంతోష్ కుమార్ సాహూ గంజాయి తాగుతుండగా చాకచక్యంగా పట్టుకున్నాట్లు వారు తెలిపారు. వాకరిని శనివారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ముగ్గురిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై గోదరి రాజ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి, విఠల్, బక్కయ్యలను సీఐ పులి రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, కానిస్టేబుల్ రాజన్న, నిరంజన్, రంజిత్, వలీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

**-విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దు**

**-తల్లిదండ్రులకు హితవు పలికిన సిఐ, ఎస్ఐ**

ఈ సందర్భంగా సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు కళాశాలకు వెళుతున్నారా లేదా, ఎటు వెళుతున్నారని గ్రహించుకోవాలని, మద్యం గంజాయి ఇతర అలవాట్లకు బానిసై కుటుంబాలు చిన్నాభిన్నం అవుచున్న క్రమములో పిల్లలను ఎప్పటికప్పుడు అబ్జర్వేషన్లులో ఉంచాలని, చెడు అలవాట్లకు బానిసలు అయితే మానిపించే మార్గాలని ఎన్నుకోవాలని, పిల్లలు మధ్యంకు బానిసలు కాకూడదు అని, మంచి చదువులు చదివి ఉన్నత విద్యను అవలంబించి మంచి ప్రయోజకులుగా ఎదగాలని ప్రతి తల్లిదండ్రులకు, పిల్లలకు ఈ సందర్భంగా పోలీసు అధికారులు తెలిపారు.

## సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు యల్ల భాస్కర్ రెడ్డి మరణం బాధాకరం

**-సీపీఐ పార్టీకి తీరని లోటు: జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి దాదాపు 30 నుండి 35 సంవత్సరాలులో ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనే వారని రైతు సమస్యలపై కూలీల కార్మికుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలలో భాస్కర్ రెడ్డి ముందు ఉండేవారని వారి మృతి సీపీఐ పార్టీకి ఈ ప్రాంత ప్రజలకు తీరనిలోటని ఆయన అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, రాజ్ కుమార్, గడ్డం రాజ్‌నర్సు, ఆరపల్లి చంద్రమౌళి, నిమ్మల మనోహర్, వేముల కుమారస్వామి, పెన్‌రెడ్డి మోహన్ రెడ్డి, అంబాల స్వామి, గడ్డం సంజీవ్, మనోహర్‌రావు పాల్గొన్నారు.

# దళిత బంధులో ఎలాంటి అవినీతికి పాల్పడలేదు

-అవినీతిని నిరూపిస్తే ప్రజాక్షేత్రంలో ఎలాంటి శిక్షకైనా సిద్ధం..

-రాజకీయంగా ఎదుర్కోలేకనే నాపై కక్ష్య సాధింపులు..!

-కాటారం మాజీ ఎంపిటీసీ సభ్యులు తోట జనార్ధన్

కాటారం, నవంబర్ 2, ప్రభాతవార్త

దళిత బంధు పథకం విషయంలో ఎంపిటీసీ తోట జనార్ధన్ అను నేను పేదల నుండి అన్యాయంగా అవినీతికి పాల్పడినట్లు మావోయిస్టులు విడుదల చేసిన లేఖలో నిజం లేదని ఎంపీటీసీ తోట జన్ధారన్ తెలిపారు. గత ప్రభుత్వం దళిత బంధు మొదటి రెండవ విడతల్లో అమాయకంగా దళిత బందు మొదటి, రెండవ విడతల్లో అమాయక దళితుల వద్ద నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు మావోయిస్టులు విడుదల చేసిన ప్రకటన నాకు ఎంతో



మనోవేదనకు గురిచేసింది అన్నారు. నేను నారాజకీయ జీవితం 2009 నుండి 2024 వరకు పలు దఫాలుగా వార్డ్ మెంబర్ నుండి నా తల్లి ఎంపీటీసిగా వైస్ ఎంపీపీగా సర్పంచిగా నేను ఎంపీటీసీగా ప్రజల యొక్క మన్ననలతో వారి ప్రేమతో గెలుపోందండం జరింగిందని తెలిపారు.ఆనాటి నుండి నేటి వరకు నేను పేద ప్రజల కొరకు, వారి వాడల అభివృద్ధి కొరకు కృషి చేశానే తప్ప, దళిత బంధు విషయంలో నేను డబ్బులు తీసుకున్నట్లు ఎవరైనా నిరూపిస్తే అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ సాక్షిగా నాపై వచ్చిన ఆరోపణలు నిరూపిస్తే నేను ఏ శిక్షకైనా ఒప్పుకుంటానని అన్నారు. నాపై దురుద్దేశ పూర్వకంగా కొందరు స్వార్థ రాజకీయాల కొరకు నా ఎదుగుదలను జీర్జించుకోలేక నాపై కొందరు తప్పుడు వార్తలు రాసి, తప్పుడు ప్రచారం చేశారన్నారు. నేను దళిత బంధు విషయంలో డబ్బులు తీసుకున్నానని నిరూపిస్తే వారికి రెట్టింపు డబ్బులు ఇస్తానని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

కాటారం వార్త

## దశ దిన కర్మలకు ఆర్థిక సాయం

పినపాక, నవంబర్ 02, ప్రభాతవార్త



పినపాక గ్రామానికి చెందిన సోంపల్లి సాహెబ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సింజెంట కంపెనీ సబ్ ఆర్గనైజర్ సంస్థ బాధిత కుటుంబ సభ్యులైన సోంపెల్లి విశ్వరూపం కుటుంబాన్ని పరామర్శించారు. ప్రముఖ సింజంట కంపెనీ ఆర్గనైజర్ దాట్ల శ్రీనివాస రాజు, సబ్ ఆర్గనైజర్ అంకతి సిద్దయ్యలు మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సోంపల్లి తిరుపతి, డొంకెన సాంబశివరావు, అంకతి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచిన సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

-హర్షం వ్యక్తం చేసిన గురుకుల బాలుర కళశాల విద్యార్థులు

కాటారం, నవంబర్ 2, ప్రభాతవార్త




తెలంగాణ పేద ప్రజల ఆకాంక్షల కార్యసాధకుడు, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వాధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల మహోజ్వల భవిష్యత్తుకై విద్యా వ్యవస్థను ప్రాథమిక స్థాయి నుంచి స్నాతకోత్తర స్థాయి వరకు విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో భాగంగా, విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి, గురుకులాల బలోపేతం నుండి జిల్లా, మండల, గ్రామీణ స్థాయి పాఠశాలల్లో నియామకాలు మొదలు, సెమీ రెసిడెన్షియల్ పాఠశాలల స్థాపన అనే ఒక వినూతన్న ఆలోచనతో విద్యారంగంలో గుణాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. అందరికీ నాణ్యమైన విద్యతో పాటు, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే సహృదయ సంకల్పంతో మరో అడుగు ముందుకు వేసి డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచి నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటి బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేసిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు టిజిటిడబ్ల్యూయుఆర్‌జేసీ కాటారం బాయ్స్ కళశాల విద్యార్థుల తరుపన హృదయ పూర్వక కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

## కూతురు వివాహానికి రావాలి

-కేంద్రహోమ్ సహాయ మంత్రిని కోరిన బూర్గుల రామారావు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని అరేపల్లి మాజీ సర్పంచ్ మండల ఫక్షరం మాజీ అధ్యక్షులు బూర్గుల రామారావు మాట్లాడుతూ.. ఈనెల 8న తన కూతురు వివాహానికి హాజరు కావాల్సిందిగా కరీంనగర్ బీజేపీ ఎంపీ, కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ తన నివాసానికి వెళ్లి పెళ్లి శుభలేక ఇచ్చినట్లు బీజేపీ వర్గాలు తెలిపారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. వారితోపాటు ప్రముఖులు హాజరవుతున్నాట్లు వారు తెలిపారు. మాజీ సర్పంచ్ బూర్గుల రామరావుతో పాటు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చిరంజీవి, రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సంక్షేమ వసతి హాస్టల్‌లో స్థితి గతులను ప్రభుత్వానికి నివేదిస్తాం

- బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్

-బీసీ కమిషన్ సభ్యులతో కలిసి బాలికల వసతి గృహం తనిఖీ

- హాస్టల్‌లో వసతుల కల్పనపై కలెక్టర్‌ను అభినందించిన చైర్మన్

బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబర్ 02:



రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్‌లో స్థితి గతులను ప్రభుత్వానికి నివేదిస్తామని బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పరిధి బాలసముద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీరంగు లు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి విద్యార్థునులతో మాట్లాడి అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన తరగతుల వారి ఆర్థిక స్థితిగతులను అద్యయనం చేయడం కోసం కలెక్టరేట్‌లో చేపట్టిన అభిప్రాయ సేకరణ వసతి గృహాల్లో అందిస్తున్న వసతులపై అనేక మంది అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో అకస్మికంగా హాస్టళ్లను తనిఖీ చేయడం జరిగిందని, బీసీల ఆర్థిక సామాజక స్థితిగతులను అద్యయనం చేయడం కోసం ప్రభుత్వం ఈ నెల 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థునులు ఇట్టి సర్వేపై వారి తల్లిదండ్రులతో అవగాహన కల్పించి వారు ఎక్కడ విద్యనభ్యసిస్తున్నారో వంటి అంశాల పూర్తి సమాచారాన్ని నమోదు చేసేలా తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వం హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లుగా ఎదగాలని చైర్మన్ ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గృహంలోని వంటశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన క్రమంలో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌కు తెలియజేయగానే వెంటనే స్పందించి విద్యార్థునుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించాలని వసతి గృహ సంక్షేమ అదికారికి తెలియజేయగా చైర్మన్ సభ్యులు కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ప్రత్యేకాధికారి సతీష్, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, హన్మకొండ ఆర్డీవో రమేష్‌రాథోడ్, జిల్లా సంక్షేమాధికారి రాంరెడ్డి, వరంగల్ ఆర్డీవో శ్రీపాల్‌రెడ్డి, వసతిగృహ సంక్షేమ అధికారి రజిత పాల్గొన్నారు.



## పర్ణశాల దేవాలయం వద్ద షాపులకు వేలంపాటలు ఖరారు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవాలయ ఆవరణలో వివిధ షాపులు నిర్వహించేందుకు శనివారం వేలంపాటలు నిర్వహించారు. భద్రాచలం దేవాలయంలో జరిగిన ఈ వేలంపాటలో ఈవో రమాదేవి ఆధ్వర్యంలో ఈ వేలంపాటలు కొబ్బరికాయలు, పూజాద్రవ్యాలు విక్రయించుటకు, కూల్‌డ్రింక్స్ విక్రయాలు, యూ డార్మెటరీ హాల్ నిర్వహణ, దీపారాధన, ఒత్తులు విక్రయించుట తదితర ఐదు షాపులకు వేలంపాటలు నిర్వహించి ఖరారు చేశారు. 2024 నవంబర్ నుంచి 2025 నవంబర్ వరకు ఈ దుకాణ సముదాయంలో వివిధ షాపులు నిర్వహించుటకు వేలంపాటలను ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఏకలవ్య పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు కారం గోపాల్, కార్యదర్శి అపకా నాగయ్యలతో పాటు సోందె మల్లుదొర, కూరం బొర్రయ్య, తెల్లం భీమరాజు, పొడియం మురళి పాల్గొని హస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇటీవల ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాలతో వివిధ శాఖల అధికారులు పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఆ పాఠశాలలో తీసుకునే త్రాగునీరు, ఆహారాన్ని పరిశీలించారు. వరుసగా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిభిరాలు నిర్వహించారు. ఇట్టి విషయమై విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పేరెంట్స్ కమిటీ సభ్యులు పరిశీలించారు. ప్రస్తుతం ఏకలవ్య పాఠశాలలో విద్యార్థుల వసతి సౌకర్యాలు సక్రమంగానే ఉన్నాయని, విద్యార్థులకు మినరల్ వాటర్ అందిస్తున్నారని, దీనిపై కమిటీ సంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకునే బాధ్యత తల్లిదండ్రులపై పేరెంట్స్ కమిటీపై ఉందని ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు సక్రమంగా అన్ని సదుపాయాలు అందించాలని, అందుకు పేరెంట్స్ ఉంటుందని వారు తెలిపారు. సమిష్టి కృషితో విద్యార్థులకు మంచి విద్యాబోధన, పోషకాహారాన్ని అందించాలని తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందికి సూచించారు.

# సీపీఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

**- కమ్యూనిస్టులదే భవిష్యత్**
**- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**
**- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :




సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా పార్టీ శతజయంతి ఉత్సవవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కోరారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం దామెర కృష్ణ అద్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా దేశంలో గ్రామ గ్రామాన, వాడవాడలా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న రోజులు కమ్యూనిస్టులదే భవిష్యత్తు అన్నారు. వెనిజులా, శ్రీలంకలో మాదిరిగా భారతదేశంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం తధ్యమని అన్నారు. దేశంలో జమిలి ఎన్నికల మాట వినిపిస్తుందని, ఇది కేవలం పెట్టుబడిదారుల కోసమే ప్రధాని మోడీ జమిలి ఎన్నికలు తీసుకరావడానికి ప్రయత్నిస్తున్నాడని అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో బీజేపీకి కొంత బుద్ధిచెప్పారన్నారు. రానున్న కాలంలో తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఎన్నికల్లో కేవలం 0-5 శాతం ఓట్లతోనే బీజేపీ అదికారంలోకి వచ్చిందని, అది బీజేపీ గెలుపు కాదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ సత్తా చాటాలని కార్యకర్తల్లో జోష్ నింపారు. ప్రజల కోసం పని చేసే కమ్యూనిస్టుల వైపే ప్రజలు ఉన్నారని అన్నారు. జిల్లా కార్యదర్శి మేకల రవి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె భాష, పనస ప్రసాద్, దండు లక్ష్మణ్, బుస్సా రవిందర్, గుండే బద్రి, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, కందిక చెన్నకేశవులు గన్నారపు రమేష్, ఓర్సు రాజు అక్బర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ విచారణ వివరాలను ప్రభుత్వానికి అందజేస్తాం

**- బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్**

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై నిర్వహించిన బహిరంగ విచారణలో వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి ప్రభుత్వానికి వివరాలను అందజేస్తామని తెలంగాణ రాష్ట్ర 3బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ బహిరంగ విచారణ అనంతరం బీసీ కమిషన్ బృందం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ బహిరంగ విచారణ ముందు భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగిందన్నారు. ఒక బృహత్తర కార్యక్రమం ప్రారంభానికి ముందు కమిషన్ బృందం సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, ఎమ్మెల్సీలు సారయ్య, నర్సిరెడ్డి, ఇతర ప్రజాప్రతినిదులు తమ బృందాన్ని కలిశారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ విచారణకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వివిద కుల సంఘాల ప్రతినిదులు, ప్రజలు తమ అబిప్రాయాలను తెలియజేశారని, లిఖిత పూర్వకంగా వినతులు అందించారని పేర్కొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ వర్గాల నుండి బీసీ కమిషన్ విజ్ఞప్తులను స్వీకరించిందని అన్నారు. హనుమకొండ, వరంగల్ 142, జనగామ 27, మహబూబాబాద్ 26, భూపాలపల్లి 28, ములుగు జిల్లా నుండి 7 విజ్ఞప్తులు అందాయని అన్నారు. బీసీ సంఘాల ప్రతినిధులు జనాభా దామాషా ప్రకారం రాజకీయాల్లో కూడా తమకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని వివిధ కుల సంఘాల ప్రతినిదులు కోరారని తెలిపారు. దూదేకుల ఇతర మైనార్టీ వర్గాల వారు కూడా తమకు ఇతర కులస్తుల మాదిరిగా అవకాశం కల్పించాలని కోరారని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాకు సంబందించి 200 టోకెన్లు అందజేశామన్నారు. బీసీ కమిషన్‌కు వివిధ కుల సంఘాలు, ప్రజలు తమ అబిప్రాయాలు, విజ్ఞప్తులను అందించేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వచ్చిన వివిధ కుల సంఘాలప్రతినిదులు, ప్రజలు తమ అబిప్రాయాలను నివేదించారని ప్రశాంతంగా విజ్ఞప్తులను అందించారని పేర్కొన్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ బీసీ కమిషన్ బృందానికి వరంగల్ జిల్లాకు సంబందించిన వివిధ కుల సంఘాల ప్రతినిదులు, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారని, విజ్ఞప్తులను అందజేశారన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై విజ్ఞప్తులను స్వీకరించిన బీసీ కమీషన్

ప్రభాతవార్త- సుబేదారి:

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకు బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణలో భాగంగా రాష్ట్ర బీసీ కమీషన్ బృందం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ కమీషన్ చైర్మన్ జి.నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, రంగు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి అభిప్రాయాలు విజ్ఞప్తులను స్వీకరించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు బీసీ కమీషన్ బృందం వచ్చిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు.





అర్జీలను బీసీ కమీషన్ బృందానికి సమర్పించేందుకు ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన కుల సంఘాల నాయకులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సహాయ కేంద్రంతో పాటు రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని కలెక్టరేట్ ఆవరణంలో అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి.రియాజ్, అదనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్‌కు ఎంపికైన స్కై జూనియర్ కాలేజి విద్యార్థులు

ప్రభాతవార్త- సుబేదారి:

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి జూనియర్ కాలేజీ విద్యార్థులు కావడం జరిగింది. ఈ విద్యార్థులకు మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ నెల మూడో తేది నుండి ఐదవ తేది వరకు నిర్వహించబోయే టోర్నమెంట్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన లక్ష్మతి విజయ్‌వేణులకు ఫిజికల్ డైరెక్టర్ స్కూ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ కొత్త కృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ జట్టులో స్థానం సంపాదించుకున్నారు.






# 5న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి

**- మాజీ చీఫ్‌విప్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్**

- మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ




బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 02: ఈ నెల 5న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ఆటో కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయాలని మాజీ చీఫ్‌విప్, బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆటో కార్మికుల మహాధర్నా పోస్టర్‌ను ఆయన కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణానికి తాము వ్యతిరేకం కాదని, అయితే రాష్ట్రంలో ఉన్న ఆటో కార్మికుల జీవితాలు ఛిద్రం అవుతున్నాయన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పదంతో ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు నెలకు రూ.12వేల భృతి ఇవ్వాలని అన్నారు. ఆటో కార్మికుల కోసం కార్మిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు సాయంగా రూ.25లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు జనార్ధన్‌గౌడ్, పులి రజనీకాంత్,ఆటో యూనియన్ నాయకులు సంజీవ, బాబు, జయరాం, స్వామి, కుమారస్వామి, శ్రీధర్‌రెడ్డి, వెంకన్న, రమేష్, దేవేందద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్‌పై పీడీ యాక్ట్

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :




రౌడీ షీటర్‌పై వరంగల్ పోలీస్ కమీషనర్ శనివారం పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, హత్యకు పాల్పడిన కాశిబుగ్గ, మధురనగర్ ప్రాంతానికి చెందిన గడ్డం సంపత్‌పై వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మీల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం నిందితుడిని హుజూరాబాద్ సబ్‌జైల్‌లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గత సెప్టెంబర్ నెల 13వ తేదీన మరో నిందితుడితో కలిసి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిదిలో అతి దారుణంగా కొట్టిన సంఘటనతో పాటు ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిదిలో దోపిడి కేసులో అరెస్టు చేసి జైలుకు తరలించగా, అలాగే తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిదిలో హత్యకేసు, మరిన్ని హత్యయత్నం కేసుల్లో నిందితుడు జైలుకు వెళ్లిన అతనిలో మార్పు రాకపోవడంతో నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేయాలి

...సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు భీంరెడ్డి సాంబశివ

**ప్రభాతవార్త కన్నాయిగూడెం** ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేయాలని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు భీంరెడ్డి సాంబశివ పిలుపు నిచ్చారు. శనివారం కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఎండి ఇబ్రహిం పాషా అధ్యక్షతన సిపియం పార్టి కన్నాయిగూడెం మండల ప్రథమమహాసభ జరిగింది. ఈ మహాసభకు సాంభశివ హజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి మత రాజకీయలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా, మూసి అభివృద్ధి పేరుతో ప్రజా సమస్యలను మరిచారని అన్నారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేటర్ సంస్థలకు అప్పచెప్పుతూ పెట్టుబడి దారులకు వెలకోట్ల రూపాయలు రాయిలు ఇచ్చి పేద ప్రజలపై పెను భారం మోపుతున్నారని విమర్శించారు. కాంగ్రేశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేస్తమన్నా ఆరు గ్యారింటిలకు తిలోధకాలు దిద్దినారని రాష్ట్ర ప్రభుత్వన్ని దుయ్యాబట్టారు. మండలంలో రేవిన్యూభూమిలో కాస్తుకబ్జాలో ఉన్నా రైతులకు పట్టాలు ఇవ్వలని ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు. వలస అధివాసిలకు విద్యుత్, త్రాగునీరు, రోడ్డు సౌకర్య కల్పించాలని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల పూర్తి




స్థాయిలో రుణ మాఫి చేయాలని రాష్ట ప్రభుత్వనికి గుర్తు చేసారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి రత్నంరాజందర్, జిల్లా కమిటి సభ్యులు యండి దావుద్, మండల నాయకులు, కావిరి సుధాకర్, మంచాల రామరావు, కొంపల్లిసురెశ్, కుమ్మరి, సడవలి, మిడియం భద్రయ్య, బౌతు రంజిత్, ధర్మయ్య, బాబు, సత్యం, రవిందర్, రాంబాబు, నారాయణ, పవన్ సిపియం పార్టి కార్యకార్తలు పాల్గోన్నారు.

# శ్మశాన వాటిక మోటార్ రిపేర్ చేయాలి

-గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలి

-మొద్దులగూడెంలో ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం పనులు తక్షణమే చేపట్టాలి

-సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి



**గోవిందరావుపేట, ప్రభాతవార్త :** పసర ఎర్రకుంట సమీపంలోని స్మశానవాటిక బోరు మోటార్ చేపడిపోయి రెండు నెలలు గడిచిన పంచాయతీ అధికారులకు చలనం లేదని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ఆరోపించారు. శనివారం గోవిందరావు పేట మండలంలోని పసర గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి కడారి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి శ్వేతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మల్లారెడ్డి మాట్లాడుతూ పసర ఎర్రకుంట శ్మశానవాటికకు సంబంధించిన మోటార్ రిపేర్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామంలో రాజీవ్ కాలనీ, అభ్యుదయ కాలనీ, ఎస్సీ కాలనీ, మొద్దులగూడెం గ్రామంలో రోడ్ల వెంట పిచ్చి మొక్కలు పెరిగి చెత్తా చెదారంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే గడ్డి మందు పిచికారి చేయించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అభ్యుదయ కాలనీలో పొలాలకు సంబంధించిన నీరు కాలనీ లోపటికి ప్రవహిస్తుందని అన్నారు. వెంటనే కాలనీలో పక్కా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని పసర, మొద్దులగూడెంలో ఎస్సీ కాలనీలో పారిశుధ్య పనులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, సిపిఎం పార్టీ గ్రామ కమిటీ సభ్యులు అంబాల మురళి, సామ చంద్రారెడ్డి, మంచాల కవిత, గొర్ల శ్రీనివాస్, శ్రీరామోజు సువర్ణ, మడిపల్లి మొగిలి, ఎండి అంజాద్, సామ మహేష్, కడారి అశోక్, జీవన్, గణేషన, కన్నెబోయిన వీరయ్య, బ్రహ్మాచారి, ఎండి షరీఫన, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిఈఓ తిరుపతి

**గోవిందరావుపేట ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండల రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోవిందరావుపేట మండల సిఇఓ తిరుపతి అన్నారు. శనివారం మండల పరిధిలోని పసర 163వ జాతీయ రహదారి ప్రక్కన కోటగడ్డ గ్రామానికి చెందిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తెచ్చి విక్రయించాలన్నారు. మొదటి రకానికి క్వింటాలకు రూ.2320, రెండవ రకానికి రూ.



2300 మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గోల్యాల నర్సిరెడ్డి, కుంచాల తిరుపతిరెడ్డి, వేములవాడు సాంబశివరావు, తుమ్మల సుధాకర్ రెడ్డి, పాపిరెడ్డి, సెంటర్ ఇంచార్జ్ ఏనుగు శేఖర్‌రెడ్డి, రామారావు తదితర రైతులు పాల్గొన్నారు.

# ప్రధాన ఎన్నికల అధికారిని కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వెంకటస్వామి

***ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 2 ప్రభాతవార్త :*** ప్రధాన ఎన్నికల అధికారిని సీపీఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వెంకటస్వామి శనివారం కలిసారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఇతర బోధనా ప్యాకల్టీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 48వేల మంది ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఓటరు నమోదు చాలా తక్కువస్థాయిలో నమోదు అయ్యిందని, కేవలం 15,121మంది మాత్రమే వారి ఓటును నమోదు చేసుకున్నారని డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ఎమ్మెల్సీ సీపీఎస్ అభ్యర్థి ఎన్నికల కమిషన్, ప్రభుత్వ కార్యదర్శి సి.సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటివరకు జిల్లాస్థాయిలో ఎన్నికల అధికారులు తమ ఓటు వేయడానికి అర్హులైన వారు ఉద్యోగుల సమూహాలలో అర్హత ప్రమాణాలు ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి అవగాహన శిబిరాలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఆర్డర్ జీవో ఎంఎస్ నెం.49ప్రకారం అర్హులైన వారందరిని ఎన్‌రోల్‌మెంట్ అయ్యేవిధంగా చూడాలని విజ్ఞప్తిచేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

***తిరుమలగిరి 02 ప్రభాతవార్త*** మండలంలోని రాజన్న కోకిల నాయక్ తండా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ హరిప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో వర్ష సూచన ఉన్నందున రైతులు తమ ధాన్యాన్ని తడవకుండా టార్పాలిన్లతో కప్పుకోవాలని చెప్పారు. క్వింటాల్‌కు రూ.500 చెల్లిస్తుందని చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పారు.

# ములుగు వార్త

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత

డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాసు




**ములుగు, నవంబర్ 2, ప్రభాతవార్త :** జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేవానుసారంగా శనివారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో పాన్ ఇండియా రెస్క్యూ అండ్ రెహబిలిటేషన్ కాంపెయిన్ ప్రోగ్రాం లో భాగంగా ములుగు పట్టణంలో ఉన్న హీరో బైక్ మెకానిక్ షోరూం మరియు మెకానిక్ షెడ్డులలో బాల కార్మికులను పనిలో చేర్చుకోవద్దని వారితో పని చేయించడం నేరమని తెలిపారు. బాల కార్మికుల చట్టాల గురించి షాప్ యాజమాన్యం వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ బానోతు స్వామిదాసు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలి

పీఏసీఎస్ చైర్మన్ కుమార స్వామి

మండల తహసీల్దార్ సదానందం



**ములుగు, నవంబర్ 2, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ కాసర్ల కుమార స్వామి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ సదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర ఇస్తుందని అన్నారు. రైతులు దళారుల మాటలు నమ్మవద్దని రైతులు స్వచ్ఛందంగా కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యం తీసుకు వచ్చి విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వీరమనేని సీతారామరావు, డైరెక్టర్లు, కొప్పుల అయిలు కొమురు, రామిండ్ల రాజేందర్, ఇటుకాల రాధమ్మ, రైతులు, హమాలీలు, సీఈఓ శంకర్, నాయకులుమిల్లూరి ఐలయ్య, జంగిలి రవి, రైతులు పాల్గొన్నారు.

# ఎస్.లింగోటం రోడ్డుకు ఇరువైపుల హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి

**చౌటుప్పల్, నవంబర్ 2 ప్రభాతవార్త** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం నుంచి ఎస్.లింగోటం గ్రామానికి వెళ్లే రోడ్డు ఇరువైపు ప్రభుత్వ సర్వేయర్ చేత సర్వే చేయించి హద్దురాళ్లను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు రైతులు తహశీల్దార్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పి.శ్రీనివాస్‌రెడ్డి, రంగయ్య, శెట్టయ్య, బాలరాజు, కెఎం.రెడ్డి, శేఖర్‌రెడ్డి, గణేష్, దామోదర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయం నూతన అర్చక స్వామిగా సౌమిత్రి రఘునాథచార్యులు

*రాజాపేట, నవంబర్ 2 ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి పాదాల చెంత నుండి అతి చేరువలోనున్న అతి మహిమాన్వితమైన కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులుగా నూతనంగా నియమితులైన శ్రీ వైష్ణవ పండితులు శ్రీశ్రీశ్రీ త్రిందండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి శిష్యులు శ్రీమాన్ సౌమిత్రి రఘునాథచార్యులును ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి, స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన అర్చక



స్వామిగా నియమితులై పదవి బాధ్యతలు స్వీకరించి సౌమిత్రి రఘునాథచార్యులు స్వామి వారికి, అమ్మవార్లకు అష్టోత్తర శతమార్చనలు, సహస్రనామార్చనములు, ప్రత్యేక పూజలు వేదమంత్రాలలో శాస్త్రోకంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలి: సీపీఎం

*వలిగొండ ప్రభాతవార్త:*

శనివారం మండలంలోని చిత్తాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రమును సీపీఎం బృందం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ.. చిత్తాపురం గ్రామంలో మార్కెట్‌లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులు మార్కెట్‌లోకి ధాన్యాన్ని తీసుకువచ్చి నెలలు గడుస్తున్న ప్రభుత్వం నేటికీ కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షం వల్ల ధాన్యం మొత్త తడిసి రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం రైతులకు దొడ్డు వడ్లు, సన్నం వడ్లకు ఇస్తానన్న రూ.500 బోనస్ వెంటనే అమలు చేయాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం చిత్తాపురం శాఖ కార్యదర్శి ఏటేల్లి నరసింహ, గోపరాజుపల్లి శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ, నాయకులు భూపతి రాములు, కందుల మచ్చగిరి, సర్వే వంశీ, ఏటేల్లి యాదయ్య, పద్మా రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తునికలా కొలతల ఇన్‌స్పెక్టర్

*ప్రభాతవార్త బొమ్మలరామారం:*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను యాదాద్రి భువనగిరి జిల్లా తూనికల కొలతల ఇన్‌స్పెక్టర్ కందగట్ల వెంకటేశ్వర్లు ఆకస్మికంగా శనివారం మండలంలోని నాగినేనిపల్లి హాజీపూర్ మల్యాల గ్రామాలలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను తనిఖీ చచేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. వడ్ల కొనుగోలు సకాలంలోచేయాలని, వేయింగ్ మిషన్లు తూనికల కొలతల ఆఫీసర్ సర్టిపై చేసిన వాటిపైనే తూకం చేయాలని, తూకం విషంలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్ యజమానులు తరుగు విషయంలో ఇబ్బందులు పెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మండలంలోని రైస్ మిల్లులను తనిఖీ చేశారు. చీకటి మామిడిలో



ఉన్న తిరుమల వే బ్రిడ్జిను పరిశీలించారు. పిఎస్‌సిఎస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### -సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఐకేపీ, పిఎసిఎస్‌లో వరి ధాన్యాన్ని కొనుగోలు వెంటనే ప్రారంభించాలని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. రైతులు నెల రోజుల నుంచి వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్‌లలో రాసులు పోసి ఎదురుచూస్తున్నారని అధికారులు రాకపోవడంతో రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్ల కనిపిస్తుందన్నారు. దీపావళి పండుగ సందర్భంగా మూడు రోజుల నుంచి వర్షానికి వరి ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నాబాద్, బొమ్మాయిపల్లి, రైల్వే స్టేషన్ పరిధిలో తడిసిన మొలికెత్తిన ధాన్యాన్ని వెంటనే పరిశీలించి తూకాలు వేయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి 500 బోనస్ గిట్టుబాటు ధర ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు సన్నధాన్యానికి మాత్రమే 500 బోనస్ ఇస్తానని రైతులను



మోసం చేసినట్లేనని అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, పట్టణ కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, కల్లూరు నాగమణి, పట్టణ నాయకులు దండుగిరి, బొమ్మాయిపల్లి శాఖ కార్యదర్శి బండి రవి, బండి వెంకటేశం, వల్లపు సత్తయ్య, లక్ష్మమ్మ, బండి నరసింహ, గుజ్జు సుక్కయ్య, బుడిగే పద్మ, గుజ్జు కనకమహాలక్ష్మి, బుడిగే మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో ప్రారంభమైన కార్తీక మాసోత్సవాలు

*పాలకుర్తి, నవంబరు 2 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తిక మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం మొదటిరోజు భక్తులుపెద్ద ఎత్తున తరలివచ్చి సోమేశ్వర స్వామికి అభిషేకాలు అర్చన నిర్వహించారు. ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించు కున్నారు. కమిషనర్ దేవాదాయ ధర్మాశాఖ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం ఆలయం ఆవరణంలో కార్తీక దీపోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కార్తీక దీపం వెలిగించారు. ఈసందర్భంగా దేవాదాయ శాఖనుంచి దీపోత్సవంలో పాల్గొన్న మహిళ లకు ప్రమిదలు నూనె, ఒత్తులు, పసుపు, కుంకుమ గాజులు జాకెట్‌ముక్క, పండ్లు తాంబూలం, స్వామివారి ప్రసాదం వాయినంగా అర్చకులు అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, ఆలయ అర్చకులు డీవీఆర్‌శర్మ, అనిల్‌కుమార్, నాగరాజు, ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*వలిగొండ ప్రభాతవార్త:*

ఈనెల 10, 11 తేదీలలో స్థానిక శివశక్తి ఫంక్షన్ హాల్‌లో జరిగే యువజన సంఘం డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ యువకులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గోకారం గ్రామంటల సంఘం సమావేశం నిర్వహించి అనంతరం మహాసభల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు దేశపాక బాబు, అనగంటి గణేష్, దేశపాక రవి, రావుల మహేష్, కవిడే సుధాకర్, సిరిపంగి ఎల్లయ్య, తుర్కపల్లి సాయి, బుడిగే వెంకటేష్, మల్లేష్, ఉపేందర్, రావుల శ్రీకాంత్, నారి చందు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం

### -మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లు పిఎసిఎస్ సెంటర్‌లో నుంచి ఇప్పటివరకు ఎలాంటి ధాన్యం కొనుగోలు చేయలేదని ఈ చేతకాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రైతులు అరిగోస పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీరని కష్టలు ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోలు చేయని, చేతగాని ప్రభుత్వం ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, ఐకేపీ సెంటర్ పిఎసిఎస్ సెంటర్‌లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సీత వెంకటేష్, వివిధ గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ దామాషా ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం



రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై విజ్ఞప్తులను స్వీకరించిన బీసీ కమీషన్

**హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకు బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణలో భాగంగా రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి విజ్ఞప్తులను స్వీకరించింది. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీ రంగు ఉమ్మడి జిల్లాకు సంబంధించి అభిప్రాయాలు, విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో ఆరు జిల్లాల నుండి దరఖాస్తులను స్వీకరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఈ నెల 6వ తేదీ నుండి సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రారంభమవుతుందని, సర్వే జరిగేటప్పుడు తమ వివరాలను ఎన్యుమరేటర్లకు అందించాలన్నారు. అదే విదంగా ఆయా జిల్లాల కలెక్టర్లు బీసీల స్థితిగతుల ఆధారంగా వివిధ అవకాశాల కల్పనకు కృషి చేయాలన్నారు. కొన్ని కులాలు తమ కులం పేర్లను మార్చాలని నివేదించారని కమిషన్ ఇందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో అన్ని కుటుంబాలు నమోదు అయ్యేటట్టు ఆయా కుల సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు వచ్చిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు ప్రకాష్, సురేందర్, బాలలక్ష్మిలకు హనుమకొండ, వరంగల్, ములుగు, జనగాం జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద, దివాకర, రిజ్వాన్‌బాషాషేక్ మొక్కలను అందించి ఘనస్వాగతం పలికారు. హనుమకొండ కలెక్టరేట్‌లో సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజాభిప్రాయాలను బీసీ కమిషన్ బృందం దరఖాస్తులను స్వీకరించింది. సుధీర్ఘంగా సాగిన బీసీ కమిషన్ విచారణలో హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల నుండి వచ్చిన కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిదులు, ప్రజాప్రతినిదులు, ప్రజల నుండి అభ్యర్థనలను స్వీకరించారు. రిజర్వేషన్లు, కులాల స్థితిగతులపై వివిద కుల సంఘాల ప్రతినిధులు ప్రజల నుండి అభ్యర్థనలు వినడంతో పాటు లిఖిత పూర్వకంగా అందించిన విజ్ఞప్తులు, దరఖాస్తులను బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాష్, సురేందర్, బాలలక్ష్మిలు స్వీకరించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్‌ల దామాషాపై ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు బీసీ కమిషన్ బృందం వచ్చిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. అర్జీలను బీసీ కమిషన్ బృందానికి సమర్పించేందుకు ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన కుల సంఘాల నాయకులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సహాయక కేంద్రంతో పాటు రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని కలెక్టరేట్ ఆవరణలో అదికారులు ఏర్పాటు చేశారు. ఆయా జిల్లాల వారీగా కేటాయించిన సమయంలో బీసీ కమిషన్ బృందం వివిధ కుల సంఘాల ప్రతినిధులతో పాటు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ విజ్ఞప్తులను ఆమోదించి ఆయా కులాలు ఎదుర్కొంటున్న స్థితిగతులను దామాషా ప్రకారం అందాల్సిన వాటి వివరాలను నివేదించారు. తమతమ సామాజిక వర్గాల వారీగా సరైన అవకాశాలు, ప్రాతినిధ్యం, రాజకీయాల్లో బీసీలకు దక్కాల్సిన అవకాశాలను కల్పించాలని వివిధ కుల సంఘాల ప్రతినిదులు కమిషన్ ముందు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఎండి రియాజ్, అదనపు కలెకర్టర్లు వెంకట్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి ఔదర్యం

### పేద విద్యార్థి చదువుకు అండగా ఉంటానని హామి



**నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త**
స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఓ నిరుపేద వైద్య విద్యార్థిని చదువుకు పూర్తి అయ్యే ఖర్చును బరిస్తానని తన ఔదర్యాన్ని చాటుకున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. డివిజన్‌లోని ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామానికి చెందిన భూక్య దేవేందర్ 9 నెలల క్రితం మృతిచెందారు. ఆయన పెద్ద కుమార్తె భూక్య దేవిక ఇటీవల నీట్ పరీక్ష రాసి మంచి ర్యాంకు తెచ్చుకుంది. కలకత్తాలో వైద్య వృత్తిలో సీటు రావడంతో ఆమె ఫీజు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. నాలుగు సంవత్సరాల చదువు పూర్తి కావాలంటే కనీసం రూపాయలు 8లక్షలు అవసరం ఉంటుంది. రెక్కాడితే డొక్కాడని ఆకుటుంబం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఆ కుతురిని తల్లి చదివించలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఆ విద్యార్థిని చదువుల ఖర్చు కోసం ఆపన్న హస్తాన్ని కోరుకుంది. దీంతో విషయం తెలుసుకొని స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరోసారి తన ఔదర్యాన్ని చాటుకొని ఆ నిరుపేద విద్యార్థిని చదివించే బాధ్యత తన భుజస్కందాలపై వేసుకున్నారు. ఆ విద్యార్థికి అండగా ఉంటానని నాలుగు సంవత్సరాలకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని హామి ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే మాధవరెడ్డి మంచి తనానికి ముగ్ధులైన ఆ తల్లి కూతుర్లు మాధవరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

## వర్గీకరణపై యుద్ధం చేద్దాం

### రాష్ట్ర ప్రభుత్వ తీరు సరైనది కాదు

### సుప్రీం కోర్టు తీర్పు బుట్టదాకలేనా..?

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత పుట్ట రవి మాదిగ

**హసన్‌పర్తి, ప్రభాతవార్త, నవంబరు 02:**
30 ఏళ్ల పాటు సుధీర్ఘ పోరాట ఫలితంగా సాధించుకోబడిన మాదిగల ఏబీసీడీల వర్గీకరణ అమలుకై మాదిగలంతా సుధీర్ఘ పోరాట ఫలితంగా ఆవశ్యకత ఏర్పడనున్నదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పుట్ట రవి మాదిగ పేర్కొన్నారు. ఈ నెల 4వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో నిర్వహించనున్న మాదిగ, మాదిగ ఉప కులాలల ఆత్మీయ సమ్మేళనానికి మాదిగలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని శనివారం 55వ డివిజన్ భీమారంలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విక్టర్ బాబు ఆద్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మేళనానికి పుట్టా రవి మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు దేశ అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును సైతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపనకు నడుం భిగించిందని, మాదిగల ఏబీసీడీల వర్గీకరణ అమలు చేయకుండానే ఉద్యోగాల నియామకం చేపట్టడం సరైనది కాదని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు దాటిన మాదిగ, మాదిగ ఉప కులాలు పూర్తి



స్థాయిలో అభివృద్ధి చెందకపోవడం వారికి కల్పించిన హక్కులను దుర్వినియోగపర్చడమే కారణమని పేర్కొన్నారు. ఇప్పటికైనా దేశంలో ఉన్న ప్రతి సామాజిక వర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందేటట్లు చేయడం ప్రభుత్వాల బాద్యత అని ఆయన గుర్తు చేశారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని, లేని పక్షంలో మాదిగ, మాదిగ ఉప కులాలు మరో యుద్దానికి సిద్ధం కావలసి ఉంటుందని పుట్ట రవి హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ, మాదిగ ఉప కులాలు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, లాయర్లు, డాక్టర్లు, వ్యాపార, సామాజిక వేత్తలు ప్రతి ఇంటికి ఇద్దరు చొప్పున హాజరై సభను విజయవంతం చేయాలని విక్టరీ బాబు కోరాడు. ఈ సమ్మేళనంలో మేకల రమేష్, బోడ యుగేందర్, తాళ్ల రమేష్, పుల్ల నరేష్, నాగరాజు, పరమేష్, కోటేశ్వర్, శోభన్‌బాబు, రమేష్, రాజారపు బిక్షపతి, సంఘాల పాలు, పెండ్యాల వీనస్, ఆరికెళ్ల నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌చేయాలి

### ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 2 ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి న్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకులను కలిసి అందరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఈసందర్భంగా నర్సిరెడ్డి కోరారు. అనంతరం కళాశాలలో జరిగిన సమావేశంలో నర్సిరెడ్డి మాట్లాడుతూ గత ఐదున్నర ఏళ్లుగా ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కారం కోసం మండలి వేదికగా అనేక పోరాటాలు చేశానని, కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను



అందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.శ్రీధర్‌కుమార్ లోధ్, కళాశాల సీనియర్ అధ్యాపకులు డా.అంజన్‌రావు, డా.లక్ష్మారెడ్డి, ఆర్డీ ప్రసాద్, డా.పుల్లారమేష్, డా.ఫిరోజ్‌పాషా, డా.సుచరిత పాల్, డా.శ్రీదేవి, రహాన్, డా.శ్రీలత, మంజుల, సదాశివ, డా.శ్రీధర్‌రావు, డా.సరిత, చందులాల్, డా.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఏరియా జీఎంపై బదిలీ వేటు..?

**భూపాలపల్లి, నవంబర్02, ప్రభాతవార్త**
భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న సయ్యద్ హబీభ్‌హుస్సేన్‌ను జీఎం హెచ్‌ఆర్డీగా బదిలీ చేస్తూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో మందమర్రి ఎస్‌ఓటుజీఎంగా పని చేస్తున్న ఏనుగు రాజేశ్వర్‌రెడ్డిని బదిలీ చేసింది. మరో ఐదు మాసాలు మాత్రమే సర్వీసు కలిగిన సయ్యద్ హబీభ్‌హుస్సేన్‌ను యాజమాన్యం పలు కారణాలతో బదిలీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గత కొద్ది రోజులుగా భూపాలపల్లి ఏరియాలో జరుగుతున్న పలు అవినీతి అక్రమాల్లో జీఎంకు భాగస్వామ్యం ఉందనే కోణంలో ఇటివల విజిలెన్స్ విభాగం విచారణ చేపట్టగా ఎట్టకేలకు సయ్యద్ హబీబ్‌హుస్సేన్‌పై బదిలీ వేటు వేసింది. భూపాలపల్లి ఏరియాలో జరిగిన పలు అక్రమాలపై వార్తలో సైతం పలు కథనాలు ప్రచురించటం జరిగింది. అంతే కాకుండా అక్రమాలపై పలువురు నేరుగా సీఎండీకి సైతం పిర్యాదు చేశారు. అక్రమాల విషయంలో నిగ్గు తేల్చిన యాజమాన్యం ఆయనను బదిలీ చేసింది. భూపాలపల్లి ప్రాంతంలో గత కొంత కాలంగా జరుగుతున్న అక్రమాల్లో ఇంకా కొంత మంది అధికారుల ప్రమేయం ఉన్నట్లు విచారణలో బయటపడినట్లు విశ్వనీయంగా తెలిసింది. త్వరలో వారిపై శాఖ పరంగా చర్యలు ఉంటాయని పలువురు భావిస్తున్నారు.

## ఫోటో ఎలక్టోరల్ రోల్స్ పరిశీలకులుగా అయేషా మస్రత్‌ఖానాం

**జనగామ టౌన్, నవంబరు 2 ప్రభాతవార్త :**
భారత ఎన్నికల సంఘం ఫోటో ఎలక్టోరల్ రోల్స్ ప్రత్యేక సవరణకు సంబంధించి జనగామ జిల్లా ఫోటో ఎలక్టోరల్ రోల్స్ అబ్జర్వర్‌గా అయేషా మస్రత్‌ఖానాంను నియమిస్తూ భారత ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. 2015 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అయేషా మస్రత్ ఖానాం ప్రస్తుతం పీఆర్ అండ్ ఆర్‌డి శాఖ జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్నట్లు వివరించారు.

## ఫార్మసీ విభాగ ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 2 ప్రభాతవార్త :**
ఈనెల 4, 8వ తేదీన జరగాల్సిన కేయూ ఫార్మసీ విభాగ ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు మిగతా విభాగ ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు ఈనెల 4, 8వ తేదీలలో యధావిధిగా జరుగుతాయని పరిశోధక విద్యార్థులు గమనించాలని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డా.బీఎస్ఎల్ సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**మహబూబాబాద్,ప్రభాతవార్త:**
జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత ప్రతిష్టాత్మకమని ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. సన్నరకం ధాన్యం సాగును ప్రొత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాకు రూ.500బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కొతలు జరుగవద్దని కేంద్రాల వద్ద నాణ్యతా ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం జరుగకుండా చూడాలన్నారు. జిల్లాలోని మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటి తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారి చేసిందని వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. జీవో 27న పర్చించాలని రైస్‌మిల్లర్లచే బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకొని ధాన్యం కేటాయింపు చేయవచ్చున్నారు. రైస్‌మిల్లర్లకు ఎటువంటి గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరం మేరకు ఇంటర్మీడియెట్ గోడౌన్ సన్నధం చేయాలని ప్రతిజిల్లాలో ధాన్యం కొనుగోలుఫోన్ నెంబర్ కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా 48గంటల్లో చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 27పై రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించామని ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారెంటీలు సమర్పించాలని సమాచారం అందించామని అన్నారు. ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో డిఎంసి కృష్ణవేణి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎఓ వసంత, డిహెచ్ఎస్‌వో మరియన్న, విజయ్‌కుమార్, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో కుల గణన ఒక సువర్ణ అధ్యాయనం

### పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా కులగణన నిర్వహించనున్న రాష్ట్ర ప్రభుత్వం

### ప్రజల అభివృద్ధి, అన్ని కులాల సమూచిత స్థానం కోసమే ప్రభుత్వ అభిలాష

### దొంగ యూ ట్యూబ్ ఛానల్స్ పెట్టి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం

### మంచి పనిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాల్లో ప్రతిపక్షాలు

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

**బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 02:**
కాంగ్రెస్ ప్రభుత్వం దేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయనం తీసుకుంటుందని, పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల కోసం కుల గణన ప్రక్రియ చేపడుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ డీసీసీ భవన్‌లో ఏఐసీసీ ఆదేశానుసారం, టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షతన జరిగిన కుల గణన సర్వేపై అవగాహన, విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవన వైవిద్య అంశాలను సర్వే ద్వారా తీసుకుని అందరికి లబ్ధి చేకూరే విధంగా కార్యాచరణ ముందుకు సాగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలో ఉన్నప్పుడు భూసంస్కరణ చట్టం, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ చట్టం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకవచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు సమకూర్చాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ల నాయకత్వంలో మరింత పటిష్టం చేసే ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. గత పదేళ్లలో కులగణన చేయలేక కుటుంబ సర్వే నిర్వహించుకుని తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారని పేర్కొన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి కూడా ఒక్క పరీక్ష నిర్వహించలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షలు నిర్వహిస్తే అగ్రవర్ణాలకు లబ్ధి చేకూరుతుందని తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా అన్ని వర్గాల ప్రజలకు, అన్ని కులాలను సమదృష్టితో పరిపాలిస్తుందని అన్నారు. పదేళ్ల బీజేపీ ప్రభుత్వంలో 2021లో జరగాల్సిన కులగణన ఇంత వరకు నిర్వహించలేదని అన్నారు. పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఒత్తిడితో 2025లో కుల,జన గణన ఉంటుందని చెపుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే ప్రక్రియలో బీజేపీ ప్రభుత్వం ముందుకు వెళ్లే ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అడ్డుకట్ట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, కేయూ ఈసీ మెంబర్ పుల్లూరి సుధాకర్, తిరుణహరి శేషు, ప్రజాప్రతినిదులు, బీసీ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# నిబంధనలు పాటించని మాంసం దుకాణాలు

### మటన్ షాపు నిర్వాహకునికి జరిమాన

### నిబంధనలకు విరుద్దంగా మాంసం విక్రయానికి పెనాల్టీ

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**



నిబంధనలకు విరుద్దంగా శనివారం రోజున మాంసం విక్రయించినందుకు గాను నర్సంపేట రోడ్‌లో గల ఏ-1 మటన్ షాపు నిర్వాహకునికి జరిమానా విధించినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు సానిటరీ సూపర్‌వైజర్ పి.భాస్కర్ ఆద్వర్యంలో నగర పరిదిలోని నర్సంపేటలో రోడ్‌లో గల ఏ-1 మటన్ షాపు యజమాని నామ్తబాద్ సంతోష్, తండ్రి పేరు అశోక్ నిబంధనలకు విరుద్దంగా శనివారం రోజున మాంసం విక్రయిస్తున్నాడన్న పక్కా సమాచారం మేరకు అట్టి షాపును తనిఖీ చేసి మటన్ షాపు యజమానికి రూ.3000 జరిమాన విధించడం జరిగింది. ఈ సందర్భంగా సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ మాంస దుకాణదారులు విధిగా నిబంధనలు పాటించాలని వాటిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ చట్టం ప్రకారం అట్టి దుకాణాలను మూసివేసే అదికారం బల్దియాకు ఉందని కావున దుకాణదారులు కార్పొరేషన్‌కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్‌వైజర్ పి.భాస్కర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గోల్కొండ శ్రీను, జవాన్లు నాగరాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ మొరం పట్టివేత



**ఐనవోలు,నవంబర్02,,ప్రభాతవార్త**
అక్రమంగా తరలిస్తున్న ఐదు మొరం టిప్పర్లను పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ శనివారం తెలిపారు.ఎస్సై తెలిపిన కథనం ప్రకారం మండలంలోని పంతిని గ్రామ శివారు లో బ్రిడ్జి కెనాల్ పక్క నుండి మొరం అక్రమంగా తరలిస్తూ నిల్వ చేస్తున్న ఐదు టిప్పర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.టిప్పర్ల యజమానులు,డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎహెచ్ఎస్ బాలికలు



**గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త**
పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గత నెల చివరి వారంలో ఏటూరునాగారం ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాస్థాయి క్రీడోత్సవాల్లో ఇక్కడి ఆశ్రమోన్నత పాఠశాల బాలికలు కూడా పాల్గొన్నారు. కాగా ఇందులో రష్మిత, హరిణి, చైతన్య, రక్షిత అనే బాలికలు వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, షాట్‌పుట్ క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని, ఈనెల 5న ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని ఆశ్రమోన్నత పాఠశాల హెచ్‌ఎం తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలికలను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయిని బృందం అభినందించారు.

## ప్రభుత్వం కళాకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### ఉత్తర తెలంగాణ మహిళా కళాకారుల ఫోరం కన్వీనర్ వైద్యుల రజిత

**శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 02:**
రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఉత్తర తెలంగాణ మహిళా కళాకారుల ఫోరం కన్వీనర్ వైద్యుల రజిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై కళాకారులు కాలికి గజ్జ కట్టి డప్పు సంకనేసుకుని ఊరు వాడ తిరిగి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కళాకారులకు మొండిచేయి చూపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో ఆడిపాడిన కళాకారులను పక్కనబెట్టి ఉద్యమంతో సంబంధం లేని వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక సారధి పేరుతో ఉద్యోగాలు ఇచ్చారని వాపోయారు. ఈ నెల 5వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సు రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న బాపూజీ హాల్‌లో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సదస్సుకు అన్ని రంగాల్లో ఉన్న కళాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉద్యమ కళాకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ యెల్లా పోశెట్టి, రాష్ట్ర, జిల్లాలలో ఉన్న ముఖ్య నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.

# విమర్శలే పనిగా పెట్టుకున్న బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు

## - రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని, అవి నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని, బీజేపీ నాయకులకు ఢిల్లీలో రాష్ట్ర అభివృద్ధి గురించి కొట్లాడే సత్తాలేక గల్లీలో విమర్శలు చేస్తున్నారని వరంగల్ ఎంపీ కడియం కావ్య ధ్వజమెత్తారు. శనివారం లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో పీఏసీఎస్, మండలకేంద్రంలో పీఏసీఎస్, కుందారం పీఏసీఎస్, నెల్లుట్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ రైతులు శ్రమించి పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు సరైన తేమశాతంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని పేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు అందచేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకవెళ్తూతూ రైతులకు అండగా నిలుస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలో పోటీపడి విమర్శలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంపై ప్రజలపై బీజేపీ నాయకులకు ఏమాత్రం ప్రేమ ఉన్నా రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంనుంచి యాభైవేల కోట్లు తీసుకొచ్చి మాట్లాడాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ బ్యాంకుల వద్ద 25వేల కోట్లు తీసుకవచ్చి ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు. రాజకీయాలకు గ్రూపులకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్‌లు, వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జీడికల్ బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం జీడికల్ లో నిర్వహించే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్‌రోహిత్ సింగ్‌లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధిత అధికారులతో శనివారం సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలోని లింగాలఘణపురం మండలంలో ఉన్న జీడికల శివాలయానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. జీడికల్ శివాలయం ప్రాశస్త్యాన్ని తెలియచేస్తూ అత్యంత పురాతన దేవలయంగా పేర్కొన్నారు. నవంబరు 14వ తేదీనుంచి 27వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను ఘనంగా చేపడుతామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటర్‌ప్రూఫ్ టెంట్లు వేయిస్తామన్నారు. అదేవిధంగా తాగునీరు, మరుగుదొడ్లసౌకర్యాలు, మహిళలకు ప్రత్యేక భద్రత కల్పిస్తామన్నారు. నిరంతర విద్యుత్‌సరఫరా, పోలీసువారిచే భద్రతకు 24గంటలపాటు కంట్రోల్‌రూం ఏర్పాటు, వైద్యశిబిరంల నిర్వహణ, 108వాహనం అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ సంబంధిత అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించి ఏర్పాట్లు చేపడుతాం న్నారు. బస్సు సౌకర్యం కొరకు ఆర్‌టీసీ బస్సులను ఏర్పాటు చేయిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల కాలంలో నిరంతరంగా పర్యవేక్షణ ఉంటుందని, పరిశుభ్రత కొరకు అదనంగా శానిటేషన్ వర్కర్స్‌ను ఏర్పాటు చేసి పారిశుధ్యం మెరుగుపరుస్తామన్నారు. సమావేశంలో ఆర్డీవో గోపిరామ్, ఏసీపీ భీంశర్మ, పంచాయతీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, విద్యుత్‌శాఖ అధికారి వేణుమాధవ్, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, జిల్లా వైద్యశాఖ అధికారి కె.మల్లికార్జున్‌రావు, దేవాదాయ శాఖ ఈవోలు వంశీ, రాములు, అర్చకులు, భార్గవాచార్య, ఎక్స్ చైర్మన్ మూర్తి పాల్గొన్నారు.

## మాదిగలంతా రథయాత్రకు తరలిరావాలి



**బచ్చన్నపేట, నవంబరు 2 (ప్రభాతవార్త) :** బచ్చన్నపేట మండలకేంద్రంలో ఎస్‌బీ ఫంక్షన్‌హాల్‌లో మండల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పీ జాతీయ నేత మందకుమార్ మాదిగ, వేల్పుల సూరన్న కాపు, బొడ్డు దయాకర్ మాదిగ బొర్రా భిక్షపతి మాదిగ పాల్గొని మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నిండు అసెంబ్లీలో సుప్రీం కోర్టు ధర్మాసనం ఎస్సీల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటి రాష్ట్రంగా వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించి ఎస్సీ వర్గీకరణ ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని ప్రకటించి ఎస్సీ వర్గీకరణ లేకుండా డీఎస్సీ టీచర్ ఉద్యోగాలు 11,062పోస్టులను ఉద్యోగ భర్తీ చేసి మాదిగలను మోసం చేయడం జరిగిందన్నారు. వర్గీకరణ అయ్యేంత వరకు ఉద్యోగ భర్తీని నిలిపివేయాలని, లేనిపక్షంలో డిసెంబరు 21న మాదిగల ధర్మయుద్ధ మహాసభను నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు కొయ్యడ మల్లేశ్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, అధికార ప్రతినిధి సందెన రవీందర్, అల్వాల నర్సింగరావు, ఎమ్మార్పీఎస్ కార్యదర్శి అల్వాల రాజు, ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు గందమళ్ల ఉదయ్, ఎంఎస్పీ జిల్లా నాయకులు పాకాల కుమారస్వామి, నల్ల అంజయ్య పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన సూర్యనారాయణకు ఘనసన్మానం

**జనగామ టౌన్, నవంబరు 2 (ప్రభాతవార్త) :**



మండలంలోని ఓబుల్‌కేశ్వాపూర్ జడ్పీహైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ హిందీగా విధులు నిర్వహిస్తున్న మేడిశెట్టి సూర్యనారాయణకు దక్షిణ భారత హిందీ ప్రచార సభా, మద్రాస్ వారిచే డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.నర్సింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, హిందీ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు అందరూ కలిసి శనివారం ఆయనను శాలువాతో సత్కరించి అభినందించారు.



# జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించవద్దు

### -టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్

**పాలకుర్తి, నవంబరు 2 (ప్రభాతవార్త) :**



పాలకుర్తి మండలకేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వివిధ రకాల పనులతో తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. ఈ పరిస్థితిలో కులగణన పేరుతో ప్రభుత్వం ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించడం ఇబ్బందికరంగా ఉంటుంది. అంతేగాకుండా పాఠశాల సమయం ఉదయం పూట పాఠశాల విధులు నిర్వహించి మధ్యాహ్నం వేళల్లో ఈ పనులను చేయించాలనే ఉద్దేశం మంచిది కాదని, వారికి కూడా కుటుంబ బాధ్యతలు ఉంటాయని, ఈ పనులను ఉపాధ్యాయులకు అప్పగించే విషయంలో పునరాలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ పనులను గ్రామాల్లో ఉండే యువతకు శిక్షణ ఇచ్చి వారికి అప్పగిస్తే వారికి కొంత ఉపాధి కల్పించినట్లు అవుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

## మరోసారి ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని గెలిపించాలని

**ఖానాపురం, నవంబర్ 2, (ప్రభాతవార్త)**



ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రచార కార్యక్రమంలో భాగంగా అధ్యాపక సమాజం సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ నిబద్ధత కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి విజ్ఞప్తి చేశారు. శాసనమండలి సమయాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకున్న ఏకైక ప్రతినిధి నర్సి రెడ్డిని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల, అధ్యాపకుల పక్షపాతిగా పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడే ప్రజానాయకుడిగా ఎన్నో సమస్యలపై శాసన మండలిలో తన గళాన్ని వినిపించి ప్రభుత్వాన్ని నిలదీసిన ఏకైక ఎమ్మెల్సీన నర్సిరెడ్డి అని కొనియాడారు. ప్రభుత్వ విద్య వ్యవస్థలను పరిక్షించుకోవడంలో మనమవంతా కృషి చేయాలని అందుకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని రెండోసారి గెలిపించుకోవాలని బీద, సాధలకు ఆసరగా ఉన్న ప్రభుత్వ బడుల పరిరక్షణకై పోరాడాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి సుజన్‌ప్రసాద్‌రావు, కోశాధికారి ఎస్‌ఏ రవూఫ్, జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్, మండల బాధ్యులు బి.శ్రీనివాస్, చిలువేరు హరిప్రసాద్, బీ.మల్సూర్, సీతారం, కే.నీలాద్రి, ఈ.చంద్రశేఖర్, ఎంఐ. రాయబోస్, వేములపల్లి రామ్మోహన్, గంగయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నెక్కొండ, నవంబర్ 2, (ప్రభాతవార్త)**



నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌లో ఈ నెల 4వ తేది సోమవారం రోజున సిపిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రంలో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కావున రైతులు తమ పత్తిని సిపిఐకి అమ్మి మద్దతు ధరను పొందాలని పత్తి కొనుగోలు కంప్రెంద్రం ప్రారంభ కార్యక్రమానికి మండల రైతులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకుందాం

నర్సంపేట, నవంబర్ 2, (ప్రభాతవార్త)

ఉపాధ్యా అధ్యాపక సమాజం కోసం సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ నిబద్ధత కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకుందామని టిఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి విజ్ఞప్తి చేశారు. శాసన మండలి సమయాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకున్న ఏకైక ప్రతినిధి నర్సిరెడ్డి అని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల అధ్యాపకుల పక్షపాతిగా పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడే ప్రజా నాకుడిగా ఎన్నో సమస్యలపై శాసన మండలిలో తమ గలాన్ని ఫోకస్ చేసి ప్రభుత్వ నిలదీసిన ఏకైక ఎమ్మెల్సీ అని కొనియాడారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించుకోవడంలో మనమంతా కృషి చేయాలని అందుకు



ఎమెమ్మల్సీ నర్సిరెడ్డిని రెండోసారి గెలిపించుకొని బీదాసాదాలకు ఆసరగా ఉన్న ప్రభుత్వ బడుల పరిరక్షణకై పోరాడాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాలంతా నవంబర్ ఆరవ తారీకు లోపు తమ ఓటును నమోదు చేసుకొని నర్సిరెడ్డికి మొదటి ఓటును ఇచ్చి గెలిపించుకోవాలని యూటిఎఫ్ పక్షాన విజ్ఞప్తి చేశారు. నిరంతరం పోరాటాల ద్వారానే ఉపాధ్యాయుల అధ్యాపకుల సమస్యల పరిష్కారం అవుతూ వచ్చాయని ఇప్పటి వరకు సమస్యల పరిష్కార సాధనకే కృషి చేస్తున్న యూటిఎఫ్ అపరిచితంగా ఉన్న సమస్యల పట్ల కూడా ఉపాధ్యాయ ఉద్యోగుల నందరిని ఏకం చేసి సమస్య ఉద్యమాలకు రూపకల్పన చేస్తున్నదని వివరించారు. నర్సంపేట ప్రాంతంలోని వల్లబనగర్ స్కూల్‌ను ఆయన సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, రమేష్, ప్రధాన కార్యదర్శి సృజనప్రసాద్, కోశాధికారి ఎండి రవూఫ్, జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్, మండల బాధ్యులు ఈ.చంద్రశేఖర్, ఎండి.రాయబోస్, వల్లబ్‌నగర్ జడ్పిహెచ్ఎస్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త
నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఇంటింటి కుటుంబ సర్వేపై శిక్షణ

నర్సంపేట, నవంబర్ 2, (ప్రభాతవార్త)



మండల పరిషత్ కార్యాలయంలో మూడు గంటలకు గ్రామపంచాయతీలోని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం టీచర్లకు ఎంపిడివో రివ్యూ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపివో రామ్మోహన్, ఎంఇవో సారయ్య, నర్సంపేట మండలంలోని ప్రభుత్వ స్కూల్‌లో పనిచేసే 47 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

దుగ్గొండి, నవంబర్ 2, (ప్రభాతవార్త)



తాజామాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సర్పంచ్‌ల ఫోరం జాక్ జిల్లా నాయకులు మోడెం విద్యాసాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్‌లను ముందస్తు అరెస్టు చేసి గొంతును నొక్కిపట్టి మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లకుండా పోలీసులు వ్యవహరించడం మంచిది కాదన్నారు. మీరు మాకు కూడా సహకరించాలని, ఈ సందర్భంగా కోరారు. ఈ విధంగానే మొండి వైఖరి ప్రభుత్వానికి రాభోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు ఇప్పటి ప్రభుత్వం గతంలో మేము అధికారంలోకి వస్తే వెంటనే బిల్లు చెల్లిస్తామని మోసపూరితమైన వాగ్దానాలు చేయడం జరిగింది. అలాగే మంత్రి సీతక్క సర్పంచ్‌లను గత ప్రభుత్వం మోసం చేస్తోంది. మేము అధికారంలోకి వస్తే వెంటనే చెల్లిస్తామని హామి ఇచ్చి కనీసం సర్పంచ్‌లకు సర్పంచ్ పడే బాధలకు స్పందన కూడా చేయడం లేదు. మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్‌ల సమస్యలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బిల్లులు క్లియర్ చేయడానికి గత ప్రభుత్వంలో కేసీఆర్ రైతుబంధు అమౌంట్ 7500 కోట్ల రూపాయలు రైతు కోసం కేటాయిస్తే అట్టి డబ్బులను పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బిల్లు కోసం డైవర్ట్ చేసి చెల్లించడం జరిగింది. కానీ రాష్ట్రంలో దాదాపు 12000 మంది సర్పంచ్‌లు రోజుకు ఒక చోట ఆత్మహత్య చేసుకున్న సందర్భాలాలు ఏర్పడుతున్న పట్టింపు లేదన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని లేకపోతే సర్పంచ్‌ల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఓడేటి తిరుపతిరెడ్డి, రేవూరి సురేందర్‌రెడ్డి, మొగ్గం మహేందర్, నీలం పైడయ్య, రవీందర్, ఉమేష్‌రెడ్డి, అంకిల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇది బీసీ కులగణన కాదు ఆరు గ్యారంటీలను ఎగ్గొట్టే గణన

నెక్కొండ, నవంబర్ 2, (ప్రభాతవార్త)



ఇది బీసీ కులగణన కాదు ఆర్య గార్యంటీలను విస్మరించడానికే కాంగ్రెస్ అదిష్టానం చేస్తున్న ఒక కొత్త కుట్ర అని నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య అన్నారు. శనివారం నెక్కొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీ కుల గణన సర్వేపై ప్రజల్లో భయాందోళన నెలకొన్నాయని బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఈ సర్వేలో వారి ఆస్తుల వివరాలు సేకరించడం ఎందుకని దీని వల్ల రేషన్ కార్డులను తీసివేసి ప్రభుత్వ పథకాలు ఎగ్గొట్టే ఉద్దేశం కనబడుతుందని నిజంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే తండాలలో హరిజన కాలనీలలో ఈ సర్వే చేయవలసిన అవసరం లేదు కదా. దీని వెనుక ప్రజల యొక్క ఆర్థిక లావాదేవీలు తెలుసుకొని ఆరు గ్యారంటీల పథకాలను ఎగ్గొట్టే ఉద్దేశం స్పష్టంగా కనబడుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ సర్వేపై స్పష్టమైన హామి ఇచ్చి ప్రజల్లో ఉన్న అపోహలను భయాందోళనను తొలగించాలని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, మాజీ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మాజీ జడ్పిటిసి సరోజహరికిషన్‌నాయక్, నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, తాటిపల్లి శివకుమార్, మాజీ వైస్ ఎంపిపి కర్పూరపు శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న, బొల్లెబోయిన వీరస్వామి, తోట సాంబయ్య, కారింగుల సురేష్, వాగ్యానాయక్, లింగ్య, తోపనపల్లి మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న, మీడియా కన్వీనర్ మాతంగి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

చెన్నారావుపేట, నవంబర్ 2, (ప్రభాతవార్త)



విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారిన దుస్థితి మండలంలోని ముగ్దుంపురం గ్రామంలో నెలకొంది. గ్రామ తండా సెంటర్లో మేయిన్ రోడ్డు పక్కనే ట్రాన్స్ఫార్మర్ ఉందన్నారు. దీని ద్వారానే తండాలో విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. కాగా రోడ్డుకు చెంతనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉందన్నారు. మీద కనీస రక్షణ లేకుండా ఐదు అడుగుల ఎత్తులో తీగలు వేలడుతున్నాయన్నారు. ఇదే మార్గంలో ముఖ్యం పాఠశాల బస్సులు, ఆటోలు ప్రయాణికులు వెళ్లి వస్తుంటారన్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్‌తో ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. కనీసం ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోలేదన్నారు. పెను ప్రమాదం జరగక ముందే విద్యుత్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

## బీసీ సంఘం చైర్మన్‌ను కలిసిన ఓబీసీ జిల్లా చైర్మన్

నర్సంపేట, నవంబర్ 2, (ప్రభాతవార్త)



రాజకీయ రిజర్వేషన్ కోసం వరంగల్‌కు వచ్చిన బీసీ కమీషనర్ నిరంజన్‌ను కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి శనివారం హన్మకొండలోని హరిత హోటల్‌లో కలిసి సన్మానించారు. చైర్మన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, హన్మకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలను కలిశారు. ఒర్సు తిరుపతితో పాటు ఓబీసీ వైస్ చైర్మన్ బొంత మురళి, మేరుగు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బూసాని సుదర్శన్, నర్సంపేట టౌన్ ఉపాధ్యక్షులు ఒర్సు సాంబయ్య, ముత్యాల సురేందర్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా తిరుపతి బీసీ కులాల రాజకీయ, ఆర్థిక స్థితిగతులను సంఘం చైర్మన్‌కు వివరించారు.

## సమాదుల వద్ద క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

చెన్నారావుపేట, నవంబర్ 2, (ప్రభాతవార్త)

మృతిచెందిన వారి సమాదుల వద్ద క్రైస్తవులు శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ మేరకు ఆత్మల పండుగ వేడుకల్లో భాగంగా చెన్నారావుపేటలోని పాతముగ్దుంపురం, జోజిపేటనారాయణతండా, చెన్నారావుపేట గ్రామాల్లో క్రైస్తవులు వేడుకలను సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. తమ పూర్వీకుల సమాదుల వద్దకు వెళ్లి క్రైస్తవులు, వారి బంధువులు ప్రార్థనలు నిర్వహించారు. కాగా స్థానిక పాతముగ్దుంపురంలో తల్లిదండ్రుల సమాదులపై పూలు చల్లి వారిని స్మరించుకుంటూ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ రెవ.ఇ.సహోదర్ క్రీస్తు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గట్ల రవీందర్, గోపు శ్రీనివాస్, వరంగల్ గ్రూప్ సెక్రటరి ఆకుల అశోక్, రంజిత్, సాంబయ్య, శంకేషి రంజిత్, గండ్ల మంజుల, ఆకుల సుభాషిని, ప్రదీప్ తదితరులు ఉన్నారు.



## పూర్వీకులను సన్మారించుకుంటూ క్రైస్తవుల ప్రార్థనలు

చెన్నారావుపేట, నవంబర్ 2, (ప్రభాతవార్త)



మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో క్రైస్తవ మతస్తులు బుధవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రతియేటా జరుపుకునే ఆత్మల పండుగల్లో భాగంగా క్రైస్తవులు స్థానిక సమాదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ సమీపంలోని స్మశాన సమాదుల ప్రాంతాన్ని విద్యుత్ దీపాల అలంకరణ ఏర్పాటు చేశారు. ముందుగా విచారణ గురువు జాగారెడ్డి, ఫాదర్‌లు మైకెల్, మరియాజోసెఫ్, సామ కిరణ్, తంబి జోసెఫ్, ఉదయ్‌భాస్కర్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సమాదులపై పూలు చల్లి పూర్వీకులను గుర్తు చేసుకొని వారికి నివాళ్లర్పించారు. అలాగే తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పలువురికి ధనధర్మాలు అందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రపంచంలో తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులే అందరికంటే గొప్పవారన్నారు. వారిని దేవుడితో సమానంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండవీటి ప్రదీప్‌కుమార్, జయరాజు, బిక్షపతి, శ్రీకాంత్, రెడ్డిమాస్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, నవంబర్ 2, (ప్రభాతవార్త)

మండలంలోని దీక్షకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రావులపల్లి రాజు తల్లి రావులపల్లి వనజ అనారోగ్యంతో మృతిచెందడంతో ఆమె యొక్క పార్థీవ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ కోర్టు ఏజీపీ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈదునూరి సాయికృష్ణ, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, పులి నవీన్, రావులపల్లి సంగయ్య, రావులపల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన చరిత్రలో నిలుస్తుంది

భూపాలపల్లి, నవంబర్02, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి చేపట్టిన కుల గణన చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం డీసీసీ అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన పీసీసీ ఆదేశాల మేరకు బీసీ కులగణన సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇంటింటా కుటుంబ సర్వేను ఎందుకు చేపట్టారో వారికి తెలియదని ఎద్దేవా చేశారు. ఈ రోజు ప్రజా ప్రభుత్వంలో 30 తేదీ వరకు చేపట్టబోతున్న బీసీ కులగణన అన్ని కులాల వారిగా వారి ఆర్థిక స్థితిగతులను తెలిపేలా



ఉంటుందన్నారు. ఇట్టి బీసీ కులగణనను చేపట్టే క్రమంలో ప్రతిపక్ష నాయకులు ఇబ్బందులు పెట్టే అవకాశాలు ఉన్నందున గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేపడతామని చెప్పిన విషయాన్ని ఎంఎల్ఎ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 6 నుండి 30 వరకు బీసీ కులగణన చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రాహుల్‌గాంధీ మాట ప్రకారం జరుగుతున్న ఈ సర్వేను ఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. ఈ సర్వే రాబోయే రోజులలో అన్ని రకాల పథకాలను అందించుటకు ఇది ఒక మెగా హెల్త్ చెకప్ లాగా భవిష్యత్ ప్రక్రియ పూర్తి చేయటానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ సర్వేలో భాగస్వాములై సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## కేటికే 6వ గని వద్ద ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి, నవంబర్02, ప్రభాతవార్త



ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఫిట్ కార్యదర్శి పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంకు బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 105 సంవత్సరాలుగా ఏఐటియుసి సాధించిన హక్కులు, పోరాటాలు, త్యాగాల గురించి కార్మికులకు వివరించటం జరిగింది. ఈకార్యక్రమంలో నాయకులు నూకల చంద్రమౌళి, మనోజ్‌కుమార్, గణేష్, రాంబాబు, సత్యనారాయణ, హనుమంతు, కనకయ్య, రాంబాబు, బ్రహ్మచారి, రవీందర్, దేశియా, ఓదెలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జోగ బుచ్చయ్యకు ఘనసన్మానం

భూపాలపల్లి, నవంబర్02, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఉద్యోగ విరమణ చేయగా కేటికే 5వ గని ఆవరణలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు హాజరై ఉద్యోగ విరమణ చేసిన జోగ బుచ్చయ్య దంపతులను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ జోగ బుచ్చయ్య కార్మిక రంగంలో అనేక సేవలను అందించటం జరిగిందని, అంచెలంచెలుగా ఎదిగిన ఆయన కార్మికుల కోసం అనేక పోరాట, ఆందోళన కార్యక్రమాలను చేపట్టి హక్కులను సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్‌టియుసి నాయకులు పసునూటి రాజేందర్, బుర్ర కొంరయ్య, గట్టురాజు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కాగా గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్ యాజమాన్యం తరపున శాలువా కప్పి బహుమతిని అందజేశారు.

## ఆహ్లాదకర బోధనలో ప్రభుత్వ పాఠశాలలు

### -కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్ బెక్కంటి శ్రీనివాసరావు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలం నరసాపురం కాంప్లెక్స్ పరిధిలోని పాత మారేడుబాక, కొత్త మారేడుబాక, కే దంతెనం పాఠశాలను కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్ బెక్కంటి శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలు ఆయన వెంట కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ జి.దుర్గారావు పాల్గొన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులందరూ పాఠశాలకు అవసరమైన రికార్డులన్నింటిని సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థిని కేంద్రంగా చేసుకొని తరగతి గదిలో అభ్యసన సామర్థ్యాలను సాధించడం తమకు ఎంతో నాందం కలిగించిందని బెక్కంటి అన్నారు. అదేవిధంగా పాఠశాలలో కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంలో ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో మొక్కలను విరివిగా పెంచాలని, దానిని పిల్లల మనసుల్లో శాశ్వతమైనటువంటి గుర్తుగా మార్చాలని, ఉపాధ్యాయులకు మార్గదర్శక సూచనలను చేశారు. పాత మారేడు బాకలో ప్రాథమిక, పూర్వ ప్రాథమిక పాఠశాల పక్కనే గతంలో పాఠశాల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన వాటర్ స్టోరేజ్ పాయింట్ వెంటనే మట్టితో నింపి ప్రమాద అంచుల నుండి విద్యార్థులను కాపాడాలని స్థానిక గ్రామ సెక్రెటరీకి ఫోన్ చేసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రాంబాబు, ఆర్.నాగరాజు, ఎస్.శ్రీనివాస్, మధ్యాహ్న భోజన కార్మికులు, అమ్మ ఆదర్శ పాఠశాల కార్మికులు పాల్గొన్నారు.

## కులగణనపై కాంగ్రెస్ నాయకులు అవగాహన కలిగి ఉండాలి

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన ఇంటింటి సర్వే కార్యక్రమం పకడ్బందీగా జరిగేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దానిపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ బాలసాని లక్ష్మీనారాయణ, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యం పిలుపునిచ్చారు. ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమాన్ని సజావుగా పకడ్బందీగా లక్ష్యం పూర్తి చేసేందుకు పార్టీ శ్రేణులు తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులతో శనివారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సామాజిక,ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ కులగణన సర్వే ప్రతిష్టాత్మకంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, టిపిసిసి అధికార ప్రతినిధులు కొరవి వెంకటరత్నం, మద్ది శ్రీనివాసరెడ్డి, ఐఎన్‌టియుసి మహిళా, కిసాన్, మైనారిటీ, సేవాదళ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కాశేఖర్‌గౌడ్, సయ్యద్ ముజాహిద్‌హుస్సేన్, సయ్యద్‌గౌస్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు రాపర్తి శరత్, కమర్తపు మురళి, వివిధ సంఘాల నాయకులు లింగాల రవికుమార్, శెట్టి రంగారావు ప్రసంగించగా ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, బ్లాక్ మండల, పట్టణ అధ్యక్షులు, జిల్లా నలుమూలల నుండి ముఖ్య నాయకులు విచ్చేశారు. మదుపల్లి భాస్కర్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు, వేముల కృష్ణప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, సూరంశెట్టి కిషోర్, శివవేణు,కాసర చంద్రశేఖర్‌రెడ్డి, కాపా సుధాకర్, తలారి చంద్రప్రకాష్, భూక్యబాలాజీ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, నాయకులు వినోద, ప్రతిభారెడ్డి, మహమూద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## డియంఅండ్‌హెచ్‌వోగా డాక్టర్ కళావతిబాయి బాధ్యతలు స్వీకరణ

ఖమ్మం, నవంబర్ 2, ప్రభాతవార్త:



ఖమ్మంజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిగా డాక్టర్ బి.కళావతిబాయి శనివారం బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ వి.సుబ్బారావు నుంచి ఆమె ఇంచార్జి తీసుకొని బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె సమర్థవంతమైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిగా పనిచేసిన అనుభవం ఉంది. డాక్టర్ కళావతిబాయి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి.సైదులు, పిఒ డాక్టర్ చందునాయక్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ మోత్యా పరిపాలనధికారి సాంబశివారెడ్డి, నవీన్ ఎస్‌వో, దుర్గ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం బాధితులకు అండగా ఉంటా

భూపాలపల్లి, నవంబర్02, ప్రభాతవార్త




డబుల్ బెడ్ రూం బాదితులకు అండగా ఉంటామని భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. తాను గతంలో ఎంఎల్ఎగా ఉన్నప్పుడు డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తులను జిల్లా మరియు మున్సిపల్ అధికారులు సమిష్టిగా సమగ్ర సర్వే చేసి ధరఖాస్తు దారులు ప్రస్తుతం ఉన్న నివాస స్థలాలకు వెళ్లి విచారణ చేపట్టి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయటం జరిగిందన్నారు. అదే విధంగా అప్పటి కలెక్టర్, అడిషినల్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ పాలకవర్గం ఇల్లందు క్లబ్ నందు సమావేశం నిర్వహించి లబ్దిదారుల సమక్షంలో డ్రా పద్దతిలో లబ్దిదారులకు ఇళ్లను కేటాయించటం జరిగిందన్నారు. నాటి మున్సిపల్‌శాఖ మంత్రి కేటిఆర్ భూపాలపల్లి పర్యటనలో భాగంగా కొంత మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను అందించి గృహప్రవేశం నిర్వహించటం జరిగిందన్నారు. కాని ఎన్నికల కోడ్ రావటంతో మిగిలిన వారికి పట్టాలు ఇవ్వడంలో జాప్యం జరిగిందని, తరువాత పరిణామాల్లో బిఆర్ఎస్ అధికారం కోల్పోగా ప్రస్తుత ఎంఎల్ఎ డబుల్ బెడ్ రూం లబ్దిదారులకు పట్టాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా డ్రా పద్దతిలో ఎంపికైన లబ్దిదారులకు వెంటనే పట్టాలు ఇప్పించాలని మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.

## సింగరేణిలో పలువురు అధికారుల బదిలీ

భూపాలపల్లి, నవంబర్02, ప్రభాతవార్త

సింగరేణి యాజమాన్యం పలువురు అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న సయ్యద్ హబీబ్‌హుస్సేన్‌ను జీఎం హెచ్‌ఆర్‌డీగా, ఆర్జీ 2 జీఎం ఎల్‌వి సూర్యనారాయణను జీఎం శ్రీరాంపూర్‌కు, కొత్తగూడెం క్వాలిటి జీఎంగా పనిచేస్తున్న సుశాంత్‌సహాను బెల్లంపల్లి రీజియన్‌కు, జీఎం ఎస్టేట్‌గా పనిచేస్తున్న బి వెంకటయ్యను ఆర్జీ 2 జీఎంగా, జీఎం హెచ్‌ఆర్‌డీగా పనిచేస్తున్న వీసం క్రిష్ణయ్యను ఓఎస్‌డి ఇల్లందు ఏరియాకు, నైనీ బ్లాక్ ఏజీఎం సుజయ్ మజుందార్‌ను ఓఎస్‌డి నైనీ బ్లాక్‌కు, మందమర్రి ఎస్ఓటు జీఎంగా పనిచేస్తున్న ఏనుగు రాజేశ్వర్‌రెడ్డిని భూపాలపల్లి ఏరియా జీఎంగా, ఆర్జీ 3 ఓసీపీ 1 ప్రాజెక్టు ఆఫీసర్ జీఎం ఎస్టేట్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# సమసమాజ నిర్మాణంకై పోరాడుదాం



మహబూబాబాద్,నవంబర్2,ప్రభాతవార్త: దోపిడి, పీడన లేని సమసమాజ నిర్మాణం కోసం పోరాడుదామని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోవర్ధన్, మండల వెంకన్నలను పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి మండలంలోని కంబాలపల్లి గ్రామంలో జంగిలి సోమనర్సయ్య, నాగరాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం దేశ విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అనేకమంది అమరులైయ్యారన్నారు. ప్రజలలో కామ్రెడ్ సురేష్ ఆధరణ చూసి ఓర్వలేని మానుకోట దోరలు అతన్ని కాల్చిచంపారన్నారు. నాటి నుండి నేటి వరకు పార్టీలు మారుతున్నా వారి స్వభావం మారడం లేదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రజల సొత్తును కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నారన్నారు. సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ అమరుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరింకితులు కావాలన్నారు. దున్నేవాడికే భూమి కావాలనె లక్ష్యంతో పీడిత రాజ్యం రావాలని కోరుకున్న అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్ధామని అన్నారు. ఈ సమావేశంలో హలావత్ లింగన్న, గుజ్జు దేవెందర్, సామ పాపయ్య, భట్టు బిన్నమ్మ, లక్ష్మయ్య, మధు, చైతన్య, అశోక్, మహేష్, రఫి, లింగన్న, జబ్బార్, వెంకటరెడ్డి, సత్యం, యాకయ్య, విజయ్, మునిత, అనిత, పద్మ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## బీసీలకు సమన్యాయం కోసమే కులగణన

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**



మరిపెడ,నవంబర్2,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని బిసిలకు, విద్యా, వైద్య రంగాలతో పాటు రాజకీయ రంగాలలో సమన్యాయం చేసేందుకే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 6 నుండి 30వ తేదీ వరకు ఈ కుల గణన చేపట్టడం జరుగుతుందన్నారు. పార్టీలకు, కులాలకు అతీతంగా కులగణన చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు కుల గణనకు సహకరించాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు దగ్గరుండి ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మానుకోట ఎమ్మెల్యే మురళినాయక్, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, భరత్‌చందర్‌రెడ్డి, యుగందర్‌రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బట్టునాయక్, ఐలమల్లు, తాజుద్దిన్, కమలాకర్, వేణు, రమేష్, వీరభద్రం, బండి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

**-మండల కోఆర్డినేటర్ ఎన్.శిరీష**



మహబూబాబాద్,నవంబర్2,ప్రభాతవార్త: మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలని ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి మండల కోఆర్డినేటర్ ఎన్.శిరీష అన్నారు. శనివారం మండలంలోని రెడ్యాల బాలుర ఆశ్రమ ఉన్నత పాటశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చిన్నారుల కిడ్నప్, చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలన్నారు. బాల్యవివాహాలు నేరం అన్నారు. అదేవిధంగా ఫోక్సో చట్టం, డయల్ 100, 1998, 1930, 181 టోల్ ఫ్రి నెంబర్లపై అవగాహన కల్పించారు. హెచ్.ఎం సక్రు, వర్ధన్, మోహన్, ఏఎన్ఎం పద్మ, రమేష్, పాఠశాల ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై కుల గణన

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**



మహబూబాబాద్,నవంబర్2,ప్రభాతవార్త: రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై కుల గణన చేపట్టడం జరిగిందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెలేక్య జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 6నుండి 30వరకు కులగణన జరుగనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 75ప్రశ్నలను సిద్ధం చేశామని కుటుంబ సభ్యుల యొక్క పూర్తి వివరాలు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అద్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, దస్రునాయక్, వెంకటేశ్వర్లు, రవి, రాము, వార్డు కౌన్సిలర్లు, మండలపార్టీ నాయకులు, ఆయాగ్రామాల గ్రామశాఖ సభ్యులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేధిక కృషి అభినందనీయం



గార్ల, నవంబర్2 ప్రభాతవార్త: సమాజంలో మూఢనమ్మకాల నిర్మూలన, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించడంలో జనవిజ్ఞాన వేధిక కృషి అభినందనీయమని మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు అన్నారు. చెకుముకి సైన్స్ సంబురాలలో భాగంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేధిక అద్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్ ఆద్వక్షతన నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు మండల స్థాయిలో ఈనెల7వ తేదిన పాఠశాలల స్థాయి, 21వ తేదిన మండల స్థాయిలో నిర్వహించనున్న చెకుముకి టాలెంట్‌టెస్ట్‌లో మండలంలో అన్ని పాఠశాల లోని 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. పాఠశాలల స్థాయి నుండియే విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, సమాజంలో ముఢనమ్మకాలను దూరం చేయడానికి జనవిజ్ఞాన వేధిక ఎంతో కృషి చేస్తుందని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. జనవిజ్ఞాన వేధిక ఆద్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించనున్న చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండల పరిధి అన్ని పాఠశాలల విద్యార్థులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టిటిఎఫ్ రాష్ట్ర గౌరవఅద్యక్షులు మాళోత్‌శివ, జెవివి గౌరవ అద్యక్షులు ఎడ్ల అప్పయ్య, పాఠశాల ప్రదానోపాద్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాద్యక్షులు జి. వీరన్న, కన్వినర్ జె.వీరస్వామి, చింతనిప్పు రమేష్, ఎం.బుచ్చా, జి.వీరు, ఎట్టిరాందొర, తదితరులున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



బయ్యారం,నవంబర్2,ప్రభాతవార్త: ఇటీవల ఎన్నికైన ఇల్లందు మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శనివారం బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మూల మధుకర్‌రెడ్డి నూతన మార్కెట్ చైర్మన్ బానోత్ రాంబాబును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 5.30గంటలకు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అనుబంధం సంఘం నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వర్గీకరణ పేరుతో ఎస్సీలను విడదీయోద్దు

**-మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్**

కురవి,నవంబర్2,ప్రభాతవార్త: కుల వర్గీకరణ పేరుతో ఎస్సిలను వీడదీయొద్దని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. భద్రాచలం నుండి హైద్రాబాద్‌కు నిర్వహించిన పాదయాత్ర శనివారం కురవికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు భద్రకాళి సమేత వీరభద్రస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ ప్రయత్నాలను మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహదేవ్, రోషయ్య, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, వీరన్న, నాగరాజు, ఆనందం, ఉపేందర్, నారాయణ, బైరి రమేష్, అశోధ భాస్కర్, ఐలయ్య, ప్రేమ్‌కుమార్, యాకాంతం, వెంకటాద్రి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మీసేవ హక్కులను కాపాడుకుందాం

కురవి,నవంబర్2,ప్రభాతవార్త: మీ సేవ హక్కులను కాపాడుకుందామని మహబూబాబాద్ జిల్లా మీసేవ యూనియన్ జనరల్ సెక్రటరీ పెనుగొండ నాగేందర్ అన్నారు. శనివారం సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ మీసేవ సెంటర్ల సమస్యల పరిష్కారంకై ఈ నెల 4న ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మీసేవ కేంద్రాలు ప్రారంభమై 14సంవత్సరాలు కావోస్తున్నా మీసేవ కమిషన్లు పెంచకపోవడంతో సమస్య పరిష్కారానికే తలపెట్టిన ఛలో హైద్రాబాద్‌లో అన్ని మండలాల మీసేవ నిర్వహకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు

మధిరరూరల్, నవంబర్ 2, (ప్రభాతవార్త):



మైనర్లకు వాహనాలు ఇస్తే ఎంవీ యాక్టు కింద తల్లిదండ్రులపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని మధిర టౌన్ ఎస్ఐ ఎన్.సంధ్య హెచ్చరించారు. శనివారం మధిర పట్టణంలో పలు కూడళ్లలో మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్‌పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదుచేయడంతోపాటు వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే జైలుశిక్ష లేదా జరిమానా విధించటం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు తమ వెంట ఉంచుకోవాలని ఎస్ఐ సూచించారు.

## కార్తీకమాస నిత్య అన్నదానం ప్రారంభం

ఎర్రుపాలెం, నవంబర్ 2, (ప్రభాతవార్త):



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి అన్నదాన సేవసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీకమాస నిత్యాన్నదాన కార్యక్రమాన్ని శనివారం కేఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరి కోటేశ్వరరావు, నిర్మలకుమారి దంపతులు ఎస్ఐ వెంకటేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్తీకమాసంలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల ఆకలి తీర్చడం గొప్ప అదృష్టమన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు కావల్సిన సహకారాన్ని తాము అందించడానికి ఎప్పుడైనా సిద్దంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవసమితి నిర్వాహకులు ఎల్వీ నారాయణరెడ్డి, బొబ్బా ప్రసాద్, వీరమాచినేని నాని, కాకుమాను లీలాకృష్ణ, బొబ్బా కిరణ్, చొప్పవరపు శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన బాధ్యత

## అందరం కలిస్తే సరిపోదా శనివారం

## గ్రామాల పరిశుభ్రతకు బిపి నాయక్ శ్రీకారం

బోనకల్, నవంబర్ 02, ప్రభాతవార్త





పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామాలకు పూర్వవైభవం తీసుకు రావాలనే దృఢ సంకల్పంతో మన ఊరు, మన బాధ్యత అనే కార్యక్రమానికి కాంగ్రెస్ యువజన నాయకులు బిపి నాయక్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శనివారం మన గ్రామాన్ని మనం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఆయన పిలుపు మేరకు స్థానిక యువకులు, మహిళలు, గ్రామపెద్దలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మన ఊరు, మన బాధ్యత ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఇది చాలా ఆనందకర విషయమన్నారు. సేవాలాల్ జెండా గద్దెనుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను జోడిస్తూ బోనకల్ సెంటర్ వరకు సాగింది. పేరుకు పోయిన చెత్తను, ముళ్ల కంపను దీపావళి పండుగ దర్వాత ఏర్పడిన చెత్త చెదారంను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ యూత్ సభ్యులు, మహిళలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## జమలాపురంలో అర్బన్ పార్క్ కోసం స్థల పరిశీలన

ఎర్రుపాలెం, నవంబర్ 2, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో టూరిజం డవలప్‌మెంట్, అర్బన్ పార్క్ కోసం అటవీభూములను డీఎఫ్‌వో సిద్దార్ద్ విక్రమ్‌సింగ్ శనివారం పరిశీలించారు.



గతంలో రెవెన్యూ భూములు కూడా అటవీ భూముల్లో కలిసి ఉన్నాయని, సర్వే నిర్వహించి అటవీ భూములకు సరిహద్దులు నిర్ణయిస్తామని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో రూ.ఐదుకోట్లతో జమలాపురం గ్రామంలో పర్యాటక ప్రాంతం అభివృద్ధికి రూపకల్పన చేస్తున్నట్లు పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధితో ఈ ప్రాంతం రూపురేఖలు మారతాయని, ఉద్యోగ, వ్యాపార, ఉపాధి పెరుగుతుందని తెలిపారు. జమలాపురం గ్రామ సరిహద్దులు, ప్రజల నాగరికత, పర్యాటక అభివృద్ధి ఆవశ్యకత, ఆలయ చరిత్ర తదితర అంశాలను ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో మంజుల, ఎఫ్ఆర్వో బి.శ్రీనివాసరెడ్డి, భీమవరం సెక్షన్ యు.సురేష్, బుచ్చిరెడ్డిపాలెం బీట్ బి.నాగేశ్వరరావు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు

మధిరరూరల్, నవంబర్ 2, (ప్రభాతవార్త):

మధిర పట్టణంలోని లడక్‌బజార్ అయ్యప్ప నగర్‌లో వేంచేసి ఉన్న





శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో శనివారం కార్తీకమాస పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పూజా కార్యక్రమాల్లో విజయవాడకు చెందిన ప్రముఖ వైద్యులు పనుగుల విజయ శ్రీనివాస్, స్రవంతి దంపతులు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేకంగా నివేదన ప్రదక్షణ నిర్వహించారు. అనంతరం మాలధారులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం ప్రారంభం నుంచి మండలి పూజలు ముగిసేవరకు మధిర పరిసర ప్రాంత అయ్యప్ప, భవాని తదితర మాలధారులకు దాతల సహకారంతో అయ్యప్పస్వామి ఆలయం వద్ద ప్రతిరోజూ అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం నుంచి డిసెంబరు 26వతేదీ వరకు జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి అవసరమయ్యే బియ్యాన్ని పసూర గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బతి వెంకట రవికుమార్ వారి సోదరులు వితరణగా అందజేశారు. తొలిరోజు మాలధారులకు అన్నదానాన్ని ప్రముఖ వైద్యులు పనుగుల విజయ శ్రీనివాస్ దంపతులు ఏర్పాటుచేశారు. అదేవిధంగా ఈనెల 16నుంచి డిసెంబర్ 26వతేదీ వరకు స్వామివారి ఆలయంలో 17వ వార్షిక మండలి పూజలు నిర్వహించనున్నారు. అదేవిధంగా ఈనెల 27వతేదీ నుంచి డిసెంబరు నాల్గోతేదీ వరకు స్వామివారి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, డాక్టర్ వాసిరెడ్డి సతీష్, ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువాది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు కోనా దామోదర్‌రావు, వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, చెరుపల్లి శ్రీధర్, వెలిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, మైనీడి జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

## టీజీపీఏ జిల్లా కోశాధికారిగా దర్శి కిరణ్

మధిరరూరల్, నవంబర్ 2, (ప్రభాతవార్త):



తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్(టీజీపీఏ) ఖమ్మంజిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారంలో రొంపిమళ్ల గ్రామంలో జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట లోకేష్, జిల్లా అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాసరావులు ఖమ్మంజిల్లా కోశాధికారిగా మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన దర్శి కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ నాపైన ఎంతో నమ్మకంతో ఈ గౌరవ ప్రదమైన బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట లోకేష్, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు, ముత్యాల రాజు, జాయింట్ సెక్రటరీ చప్పిడి అనూషకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కిరణ్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టపింజర చిట్టిబాబు, పగిడిపల్లి శరత్, లక్ష్మణ్‌లు శాలువాతో సన్మానించారు.




## ఎరువుల ధరల బోర్డును ఏర్పాటు చేయాలి

నర్సింహులపేట,నవంబర్ 2, ప్రభాతవార్త



ప్రతి ఫర్టిలైజర్‌షాపుల్లో ఎరువుల ధరలను సూచించే సూచిక బోర్డును కొనుగోలు దారులకు కన్పించే విధంగా ఏర్పాటు చేయాలని ఏడిఏ విజయ చందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పురుగు మందులు, ఎరువుల దుఖానంలను తనిఖీ నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి : సిపిఎం

నర్సింహులపేట,నవంబర్ 2, ప్రభాతవార్త



అమరుల త్యాగాలు మరువలేనివని, తగిన కార్యాచరణతో ముందుకు సాగుదామని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర కళ్యాణ మండపంలో చిన్నగూడూరు, దంతాలపల్లి, నర్సింహులపేట మండలకు సంబంధించిన సిపిఎం 7వ మహాసభలను ఆపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్, సిఐటియు మండల అధ్యక్షులు హుస్సాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరణను రైతు సంఘం నాయకులు ఎనగంధ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమంగా సంపాదించిన నల్లధనాన్ని వెలికి తీస్తామని చెప్పి 3వ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ అన్నింటిని మర్చిపోయిందన్నారు. పేదల నెత్తిని పెనుభారం మోపుతున్నారన్నారని, ఈ క్రమంలో ముందస్తు కార్యచరణతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరన్న, కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వీరన్న, కొమ్మినేని రాజేశ్వర్, రైతు కూలిసంఘం నాయకులు సోమిరెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి

## వెంకట్‌గౌడ్ జన్మదిన వేడుకలు

గార్ల, నవంబర్2 (ప్రభాతవార్త):



ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం మండలంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు గత ప్రభుత్వంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసి అనేక కేసుల పాలైనా భయం, జంకులేకుండా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా, విద్యార్థి నేతగా వెంకట్‌గౌడ్ గత ప్రభుత్వానికి తన గళాన్ని విప్పి తెలిపారని, భవిష్యత్‌లో మరెన్నో మంచిపదవులు అలంకరించి యూత్, ప్రజల హృదయాల్లో నిలిచి సేవలు చేసేందుకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని వారు కోరారు. యూత్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాషా, నియోజకవర్గ నాయకులు భూక్యా బాబులాల్, యూత్‌కాంగ్రెస్ మండల నాయకులు అందనాల రాజీవ్‌నాయుడు, కాంగ్రెస్‌పార్టీ పోచారం గ్రామశాఖ అధ్యక్షులు బయ్యా సురేష్, మండల నాయకులు పిల్లలమర్రి వీరస్వామి, పారా శ్రీశైలం, శ్రీకాంత్, గుగులోత్ నరేష్, మార్తం సాయి, నరేష్, రవి, తదితరులున్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై పోరాడిన ఘనత పిఆర్టీయుదే

**కేసముద్రం, నవంబర్ 2, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులకు చెందిన పలు సమస్యల పరిష్కారం కొరకు పోరాడిన ఘనత పిఆర్‌టియుదేనని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కెజిబివి, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో శనివారం నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించే క్రమంలో ఆయన పర్యటిస్తు కేసముద్రం మండలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలే ఎజెండాగా గత అనేక సంవత్సరాలుగా పిఆర్టీయు ఉపాధ్యాయుల కోసం పని చేస్తున్నదని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటును ఈ ఉపాధ్యాయ సంఘ అభ్యర్థికే వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు మిర్యాల సతీష్‌రెడ్డి, గోపాల శ్రీధర్,



బీరం జనార్ధన్‌రెడ్డి, రాపోలు యాకయ్య, వీరభద్రయ్య, బండారు నరేందర్, సురేష్‌నాయుడు, కోట కనకయ్య, పత్తి వీరస్వామి, హరికృష్ణ, శంకర్, హరినాథ్ పాల్గొన్నారు.

## శివాలయంలో కార్తీక మాసోత్సవం ప్రారంభం

**గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త**

గూడూరులోని సనాతన శివాలయంలో శనివారం పవిత్ర కార్తీక మాసోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆరోజు వేకువజామునే ఆలయంలో కార్తీక మాస ప్రారంభ సందడి నెలకొంది. ఆలయానికి చేరుకున్న భక్తులు శివపార్వతులను దర్శించుకోగా గర్భగుడిలోని శివలింగం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పంచనాద హారతి పట్టారు. అదేరోజు రాత్రి ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభానికి ఆకాశదీపాన్ని ఆవిష్కరించారు. కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల



పాటు శివాలయంలో నిత్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**రాయపర్తి, నవంబరు 2 ప్రభాతవార్త :**



రాయపర్తి మండలం మైలారం గ్రామంలోని భాగ్యలక్ష్మి జిన్నింగ్ మిల్లు, మొరిపిరాల గ్రామంలోని హరిచందన జిన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి హాజరై శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ తేమశాతం ద్వారా పత్తి గిట్టుబాటు ధర నిర్ణయించబడుతుందని, రైతులు తేమశాతం 12నుంచి 18తక్కువ ఉండేలా చూసుకోని మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, కేంద్ర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపైన వివక్షచూపుతోందని అన్నారు. అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిందని, రంగు మారిన పత్తిని సైతం ప్రభుత్వం కొనుగోలు చేసుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మకంగా 18వేల కోట్ల రైతు రుణమాఫీచేసి రైతు పక్షపాతిగా నిలిచిందన్నారు. రైతులను అన్ని విధాలుగా ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ అధ్యక్షులో జాటోతు హమ్యనాయక్, మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, మైలారం గ్రామపార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, మొరిపిరాల గ్రామ అధ్యక్షులు రాజిరెడ్డి, రాయపర్తి మండల పాక్స్ డైరెక్టర్ కుంట రమేష్, కృష్ణారెడ్డి, గబట బాబు, చిర్ర మల్లయ్య, గోవర్ధన్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు మండలన, మహమ్మద్, పాల్వంచ కోటేశ్వర్, వనజారాని, రాయపర్తి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, కోతి కళ్యాణ్, మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన కేయూ వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 2 ప్రభాతవార్త :**

కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి శనివారం ఉదయం హైదరాబాద్‌లోని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా పుష్పగుచ్చం అందచేశారు.



## రేపు పారా లీగల్ వాలంటీర్ల సమావేశం

**ప్రభాతవార్త- సుబేదారి:**

వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా శిక్షణ పొందిన పారాలీగల్ వాలంటీర్ల సమావేశం సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వరంగల్ న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలలో కానీ, కమ్యూనిటీ సెంటర్లలో గాని వివిధ న్యాయ సేవలను అందించటానికి వాలంటీర్లను వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే శిక్షన పొందిన వాలంటీర్లకు జారీ చేసిన గుర్తింపు కార్డులను జారీ చేయనున్నారు. దీనికి గాను సోమవారం సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ సారికే శిక్షన పొందిన వాలంటీర్లు వారి పాస్‌పోర్టు సైప్ ఫోటోతో సహా సోమవారం సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

### పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే

**కేసముద్రం, నవంబర్ 2, ప్రభాతవార్త**




స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కేసముద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలను శనివారం రాత్రి మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. మానసికోల్లాసానికి, ఉత్సాహానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. గ్రామీణస్థాయి విద్యార్థులు, యువతలో దాగి ఉన్న క్రీడా ప్రావిణ్యతను ఇలాంటి క్రీడోత్సవాల ద్వారా బయటకు తీసే అవకాశం ఉంటుందని, ప్రతిభ ప్రదర్శించిన క్రీడాకారులు అంతర్జాతీయస్థాకి వరకు ఎదిగే పరిస్థితి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, పిఇటి కొమ్ము రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఎరువుల దుకాణాలు తనిఖీ

**గంగారం, నవంబర్ 2, ప్రభాతవార్త**



మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మహబూబాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా బిల్ బుక్కులు, స్టాక్ రిజిష్టర్లు పరిశీలించారు. అనంతరం మండలానికి చెందిన పలువురు రైతులతో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి పలు విషయాలపై వారికి అవగాహన కలిగించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆయన వెంట ఎఓ రాంబాబు, ఎఇఓలు కిషోర్, ధరనిష్ పాల్గొన్నారు.

## కులగణనలో విఓఎలకు అవకాశం ఇవ్వాలి

**కేసముద్రం, నవంబర్ 2, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణన కార్యక్రమంలో ఐకెపి విఓఎలకు కూడా అవకాశం కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని విఓఎల సంఘం మండల అధ్యక్షుడు భూక్య నెహ్రునాయక్ విజ్ఞప్తి చేసారు. కులు గణనలో పాల్గొనే వారికి ఇచ్చే పారితోషికాన్ని విఓఎలకు కూడా ఇస్తే తమ కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తాయన్నారు. విఓఎలకు పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకున్న మంత్రి సీతక్కకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మంత్రితో చర్చల సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో విఓఎలకు తగిన న్యాయం జరుగుతుందని హామీ ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. విఓఎల సమస్యల పరిష్కారం కొరకు సిఎంతో చర్చించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన మంత్రికి, వేతనాల చెల్లింపు ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వానికి విఓఎల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దొడ్డ అనసూయ, కళావతి, సుశీల, రజిత, రమేష్, నిర్మల, లావణ్య, మహిబూబా, స్వర్ణలత, శ్రీకన్య, సంధ్య, కవిత, లావణ్య పాల్గొన్నారు.

## గురుకులంలో సిఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

**గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త**

వసతిగృహాలు, గురుకులాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల మండలంలోని దామరవంచలో నిర్వహిస్తున్న గిరిజన గురుకుల విద్యాలయం అద్యాపక, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు శనివారం ఆ గురుకులం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టీ విక్రమార్కమల్లు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు ప్రకటించారు. వసతిగృహాలు, గురుకులాల్లో చదువుకునే ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు వేరువేరుగా మెస్‌చార్జీల పెంపు చేపట్టడం జరిగిందని, ఈనెల 1 నుండే కొత్త మెస్‌చార్జీలు అమల్లోకి వచ్చాయని గురుకులం ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఇది కులగణన సర్వే కాదు.. సామాజిక సర్వే

**బురద అంటకుండా బయటకు వచ్చా**

**పదేళ్ల నియంత దోచుకొని దాచుకున్నాడు**

**దామాషా పద్ధతిలో రిజర్వేషన్ల ఏర్పాటు**

**ఎంపీలు కావ్య, చామల, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది కేవల కులగణన సర్వే కాదని ఇది సామాజిక సర్వే అని వరంగల్, భువనగిరి ఎంపీలు కడియం కావ్య, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామ పరిధిలో భ్రమరాంబ కన్వెన్స న్‌హాల్‌లో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సామాజిక, ఆర్థిక ఉపాధి, రాజకీయ, కుల సర్వే, సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్, భువనగిరి ఎంపీలు కడియం కావ్య, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, మామిడాల యశస్వినిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 33సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు గాను 80వేల ఎలిమినేటర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాహుల్‌గాంధీ ఆర్థికంగా, సామాజికంగా అందరు ముందుండాలని తెలిపారన్నారు. రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుండి పార్టీని బలపరిచి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలన్నారు. ఈ సర్వేపై బీఆర్‌ఎస్‌పార్టీ తప్పుడు ప్రచారం చేసే అవకాశం ఉందని, దీనిని తిప్పికొట్టాలన్నారు. పదేళ్ళ బీఆర్‌ఎస్‌పాలనకు పదినెలల కాంగ్రెస్‌పార్టీ పాలనకు మధ్య ఉన్న తేడాను గమనించాలన్నారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ సచివాలయానికి వచినచంది కేవలం ఐదుసార్లే నన్నారు. కలెక్షన్ కమిషన్ సెలక్షన్‌పైన మాత్రమే కేసీఆర్ ఉద్యమం చేశారు కానీ తెలంగాణ తేవడం ఆయనకు ఇష్టం లేదని ఆరోపించారు. ఇక హరీష్‌రావు ఎమ్మెల్యేకాకుండా మంత్రి అయ్యాడు దానికి కారణం కాంగ్రెస్‌పార్టీ పుణ్యం అన్నారు. రాహుల్‌గాంధీ కులగణన చేయాలని ఆలోచన వచ్చిన వెంటనే మన ప్రభుత్వం ఆచరణలో పెట్టిందన్నారు. కుల గణన గురించి ప్రజలకు తెలియాల్సి న అవసరం ఉందన్నారు.

**బురద అంటకుండా బయటకు వచ్చా..: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

బీఆర్‌ఎస్ పార్టీ అనేక విధాలుగా దోచుకున్నారని ఆ బురద నాకు అంటకుండా నేను బయటకు వచ్చానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్రంలో 33జిల్లాలో పీసీసీ ఆదేశాల మేరకు కులగణనపై కార్యకర్తలకు అవగాహనకోసం ఏర్పాటు చేయడం జరిగింది. ముప్పైఏళ్లుగా రాజకీయ జీవితంలో కాంగ్రెస్‌పార్టీ వేదికనుంచి మాట్లాడుతున్నా పార్టీలోకి ఆల్యసంగా వచ్చా నా వల్ల పార్టీ బలపడుతున్నది, చెడ్డపేరు తీసుకరాను అని తెలిపారు. ఈనెల 6నుంచి సామాజిక సర్వేను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది. 150ఇళ్లకు ఒక ఎలిమినేటరు ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 80వేల మందిని ఏర్పాటుచేయడం జరిగింది. దేశంలో, రాష్ట్రంలో ఎవరు ఏ స్థాయిలో ఉన్నారని అన్నివర్గాల ప్రజల సమగ్ర సర్వే తరువాత దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కూడా ఏర్పాటుచేయడం జరుగుతుంది. దేశంలో ప్రధానమంత్రి బీసీ ఉన్నాడు కానీ బీసీలకు ఏమి ఒరగపెట్టింది లేదు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కులగనన చేయాలని డిమాండ్ చేశారు. విద్య మొత్తం పదేళ్లలో ప్రమాణాలు మొత్తం పడిపోయి అస్తవ్యస్థంగా అయ్యాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా రేవంత్‌రెడ్డి 28ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో తానొక్కడే నిజాయితీ పరుడు అన్నట్టుగా కేటీఆర్ మాట్లాడుతున్నాడని, 2014నుంచి 2024వరకు నీ ఆస్తి కేటీఆర్ ఏవిధంగా పెరిగిందో నువ్వు ఎన్నిల అఫిడవిట్‌లో చూపించింది ఎంత నీకు ఇన్నివేళకోట్ల ఆస్తి ఎక్కడ నుంచి వచ్చింది..? నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పి పాదయాత్రచేయాలని డిమాండ్‌చేశారు. వేలకోట్ల ఆస్తులు ఎలా కూడపెట్టావో తెలంగాణ యువతకు ఆ చిట్యా ఏమిటో చెప్పాలని కోరారు. వందకోట్లకు తక్కువ ఎవరికీ ఇండ్లు లేవు.. ఫామ్ హౌస్‌లు ఉన్నాయన్నారు. అనేక విధాలుగా దోచుకున్నారు కాబట్టి ఆ బురద నాకు అంటకుండా బయటకు వచ్చానని తెలిపారు. కారు రేసులో, ధరణిలో, కాళేశ్వరంలో అనేకంగా దోచుకున్నారని ఆయన ఆరోపించారు. ఇక బీజేపీ నాయకులలో బండి సంజయ్, కిషన్‌రావు, ఈటెల రాజేందర్ ఇలా ఒకరికొకరు పోటీపడి ప్రెస్‌మీట్ పెడతారు కానీ కలిసి ప్రెస్‌మీట్ పెట్టరని విమర్శించారు.

**పదేళ్ల నియంత దోచుకొని దాచుకున్నాడు..: డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

గత పదేళ్లుగా రాష్ట్రాన్ని ఒక నియంత దోచుకొని ఇప్పుడు దాచుకున్నాడని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. నాలుగుపెగ్గులు తాగి ఫామ్‌హౌస్‌లో పండుకుంటాడని విమర్శించారు. సోనియాంగాంధీ కేసీఆర్‌జన్మదినం సందర్భంగా తెలంగాన ఇస్తున్నా అని మొదట చెప్పగా కేసీఆర్ అందుకు వ్యతిరేకించారని అప్పుడు దానికి ఉదాహరణ తానేని కొమ్మూరి తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ రేవంత్‌రెడ్డి సామాజిక తెలంగాణ కావాలని కోరుకున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒకటితరువాత ఒకటి అమలు చేస్తున్న ఘనత రేవంత్‌రెడ్డిదేనన్నారు. బావ బామ్మర్ధులు ఇద్దరూ ఒకవైపుగా కాంగ్రెస్‌పార్టీని ప్రతీ విషయంలో వ్యతిరేకిస్తున్నారని, కేసీఆర్ చేసిన సర్వే దొంగ సర్వే అని, మన సర్వే సామాజిక సర్వే అని తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఒక్క సామాజిక వర్గంకు న్యాయం చేయాలని ఈ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతీ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అధికారులకు సహకరిస్తూ సర్వను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, బొల్లంపల్లి నాగేందర్, జనగామ ఎఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కంచరాములు, బడికె ఇందిర, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జమాల్‌షరీఫ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గణిపాక మహేందర్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల అనిత వేణుమాధవ్, సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి పాల్గొన్నారు.





# రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ భేటీ



**ములుగు జిల్లా ప్రభాతవార్త:**

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ధాన్యం సేకరణ, అలాగే కష్టం మిల్లింగ్ రైస్ విషయంలో పలు మార్పులు తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సిఎంఆర్ కేటాయింపుకు మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ సమర్పించడం వంటివి ప్రభుత్వం నుండి వచ్చిన కొత్త నియమాలని, వీటన్నింటిపై ఇది వరకే మిల్లర్లకు తెలియజేయడం జరిగిందని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సాధ్యమైనంత వరకు 2024-25 ధాన్యం సేకరణకు సహకరించాలని, అలాగే ధాన్యం డెలివరీ చేయడంలో సిఎంఆర్‌పై సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వానాకాలం పండించిన ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని కోరిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కోరిక మేరకు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఏకగ్రీవంగా అంగీకరించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కేటాయించిన 10 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు అండర్ టేకింగ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఇందుకు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్ రైస్ మిల్లర్ల తరుపున మాట్లాడుతూ సిఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, అలాగే 10 రోజులు ఉన్న బ్యాంకు గ్యారంటీ అండర్ టేకింగ్ సమయాన్ని 15 రోజులకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్ ఫోర్ట్ బిల్లులు, మిల్లింగ్ చార్జీలు చెల్లించాలని, ఇందుకు తాము ప్రభుత్వ ఆదేశాల మేరకు సిఎంఆర్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అదే విధంగా బియ్యం చెల్లించే శాతాన్ని తగ్గించాలని మిల్లర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీటన్నిటిపై సమీంక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు ధాన్యం పంపిన 15 రోజుల్లో మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు సమ్మతించారు. ఆ విధంగా తక్షణమే అండర్ టేకింగ్‌లు ఇవ్వాలని కలెక్టర్ కోరగా, రైస్ మిల్లరు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్ ఫోర్ట్ చార్జీలు, మిల్లింగ్ చార్జీలు చెల్లించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఫైజుల్ హుస్సే నీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, ఎల్‌డిఎం జయప్రకాష్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జంగా రాఘవ రెడ్డి కూతురు వివాహానికి హాజరు కానున్న సిఎం రేవంత్ రెడ్డి ..

**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:** : హన్మకొండ లోని ఒక ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో జరుగనున్న జంగా రాఘవ రెడ్డి కూతురు వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఉదయం 10 గంటల వరకు నేరుగా హెలికాప్టర్ ద్వారా హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానం లో దిగనున్నారు. పిదప రోడ్డు మార్గాన మదికొండ లోని కళ్యాణ మండపంలో జరుగు వివాహము చూసుకొని .11.30 తిరిగి వెళ్లనున్నట్లు సమాచారం.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద**

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు నరసింహారెడ్డి, రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు ఉషారాణితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉల్లాస్ పథకం కింద అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్యశారద హనుమకొండ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి హాజరై మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ సిస్టం కింద వరంగల్ జిల్లాలో 19808 మంది వయోజనులను అక్షరాస్యులుగా చేసే లక్ష్యంగా సుమారు 1500 వయోజనులను ఇప్పటికే గుర్తించామని, ప్రతి ఐదుగురి వయోజనులకు ఒక వాలంటరీ చొప్పున వాలంటీర్ల ద్వారా వయోజనులను అక్షరాస్యులుగా చేయనున్నట్లు తెలిపారు. దీనికి గాను సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంక్షేమం, తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉల్లాస్ పథకం లక్ష్యమన్నారు. హనుమకొండ జిల్లా రెవన్యూ అధికారి గణేష్ మాట్లాడుతూ జిల్లాల 19250 నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్, హనుమకొండ జిల్లా విద్యాశాఖ అదికారులు జ్ఞానేశ్వర్, వాసంతి, వయోజన విద్య సంచాలకులు ధనరాజు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీకి సిద్దు ఎంపిక

**కేసముద్రం, నవంబర్ 2, ప్రభాతవార్త**



స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన నాగబెల్లి సిద్దు ఎంపికయ్యాడు. ఎస్‌జిఎఫ్ అండర్ 17 విభాగంలో గత నెల 30న హన్మకొండ జెఎన్‌ఎస్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో సిద్దు తన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని, మహబూబ్‌నగర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడల్లో ఆయన పాల్గొంటాడని కోచ్ ఎల్పుగొండ మధుకర్ తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడకు ఎంపికైన సిద్దును కోమటిపల్లి గ్రామస్తులు అభినందించారు.